నమస్తే తెలంగాణ
ఆదిలాబాద్

వాతావరణం
గరిష్ఠం 29.4^{0}
కనిష్ఠం 7.0^{0}

గురువారం 4, జనవరి 2018 ntnews.com ntadilabad.com పేజీలు : 16



అభివృద్ధికి సహకరించండి

- జిల్లాలో జీవ వైవిధ్య ప్రదర్శనశాల ఏర్పాటు చేయాలి
- రాష్ట్ర మంత్రి జోగు రామన్న
- కేంద్ర సహాయ మంత్రి మహేశ్ వర్మకు వినతి

13



- పీకేవీవై పథకం అమలు
- భారీగా నిధులు మంజూరు
- ప్రతీ క్లస్టర్‌కు రూ.14.95 లక్షలు

సేంద్రియ సాగుకు

ప్రోత్సాహం



రసాయనిక ఎరువులు, పురుగు మందులతో జీవం కోల్పోతున్న భూములను సారవంతం చేసి పర్యావరణంతో పాటు ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ వ్యవసాయానికి ప్రోత్సాహం అందిస్తున్నాయి. ఇందులో భాగంగా పరంపరాగత్ కృషి వికాస యోజనా (పీకేవీవై) పేరిట పంటలసాగును ప్రోత్సహిస్తున్నాయి. జిల్లాలో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసిన అధికారులు వారికి సేంద్రియ సాగుపై అవగాహన కల్పించనున్నారు. ఈ పథకం అమలులో భాగంగా ఒక్కో క్లస్టర్‌కు రూ. 14.95 లక్షల చొప్పన మూడు విడతల్లో మంజూరు చేస్తారు.


-ఆదిలాబాద్ / నమస్తే తెలంగాణ ప్రతినిధి

వివరాలు 15 లో...

'డబుల్' వేగం పెంచాలి

- రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమారెడ్డి
- ఆదిలాబాద్, జైనథ్‌లో పర్యటన
- అధికారులకు దిశా నిర్దేశం

16



జైనథ్‌లో డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలిస్తున్న భూమారెడ్డి

రెండు పడకల ఇండ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమారెడ్డి అన్నారు. ఇండ్ల నిర్మాణాల పురోగతి తెలుసుకునేందుకు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు జిల్లా పర్యటనకు వచ్చానన్నారు. జిల్లాలో 2016-17సంవత్సరంలో 4010ఇండ్లు మంజూరు కాగా.. 1212ఇండ్లకు టెండర్లు పూర్తయ్యాయన్నారు. ఇందులో 760ఇండ్ల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. స్థానిక శాసన సభ్యులు, ఇంజినీర్ల సహకారంతో పనుల్లో వేగం పెంచాలన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఉగాదిలోగా 1000 ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి గృహ ప్రవేశాలు చేస్తామన్నారు.అనంతరం ఆయన జైనథ్ మండల కేంద్రంలో ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు.

-ఆదిలాబాద్ అర్బన్ / నమస్తే తెలంగాణ

ముంపు బాధితులను ఆదుకుంటాం..



గ్రామస్తులతో మాట్లాడుతున్న కలెక్టర్

- ఇందిరా ఆవాస్ యోజన కింద ఇండ్లు
- కలెక్టర్ దివ్య
- దేగామ గ్రామంలో పర్యటన

3

- ఘనంగా జాతర ప్రారంభం
- గంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు

పెన్‌గంగ జాతర బుధవారం అట్టహాసంగా ప్రారంభమైంది. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు గంగానదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. జాతర ఐదు రోజుల పాటు కొనసాగనుంది. రామానంద మహరాజ్, మాధవరావ్ మహరాజ్ పాదుకలతో శోభాయాత్ర నిర్వహించారు. జాతర సందర్భంగా నదీ తీరంలో తినుబండారాలు, ఆటవస్తువుల దుకాణాలు వెలిశాయి.

-జైనథ్

వివరాలు 9 లో...

పోటెత్తిన పెన్‌గంగ



జాతరకు తరలివచ్చిన భక్తులు

నిపానిలో రైతు ఆత్మహత్య

భీంపూర్: కూతురు పెళ్లికి చేసిన అప్పులకు తోడు ఆశాజనకంగాలేని పంటతో కలతచెంది భీంపూర్ మండలం నిపానిలో ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం బుంపల్లి పొచ్చన్న (49) మంగళవారం రాత్రి తన ఇంట్లో పురుగుల మందు తాగగా కుటుంబీకులు రిమ్స్‌కు తరలించారు. చికిత్సపొందుతూ రాత్రి 11 గంటల ప్రాంతంలో మృతిచెందాడు. ఈయన రెండు నెలల క్రితం కూతురు పెళ్లి చేశాడు. ఒక కుమారుడు ఉన్నాడు. తనకున్న 8 ఎకరాల భూమిలో పత్తి పంట వేశాడు. గులాబీ పురుగు ఉధృతికి పంట ఆశాజనకంగా లేక మనస్తాపం చెందాడు. కప్పర్ల గ్రామీణ బ్యాంకులో రూ. లక్ష, ప్రైవేటుగా 2 లక్షల రూపాయల అప్పులు ఉండడంతో వాటిని తీర్చలేననే బెంగతో ఆత్మహత్య చేసుకున్నారు. భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు భీంపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

బైక్‌పై నుంచి పడి ఒకరికి గాయాలు

జైనథ్: మండలంలోని బెల్గాం వాగు సమీపంలో మూల మలుపు వద్ద బుధవారం ప్రమాదవశాత్తు మోటార్ బైక్‌పై నుంచి కిందపడి ఒకరికి గాయాలయ్యాయి. ఆదిలాబాద్ నుంచి బేలకు మోటర్ బైక్‌పై వెళ్తున్న జియో టవర్ ఉద్యోగి వినయ్ (శ్రీకాకుళం జిల్లా) పనుల కోసం వెళ్తుండగా మూలమలుపువద్ద బైక్ అదుపు తప్పి లోయలో బైక్‌తో సహా పడిపోయాడు. దీంతో వెన్నుపూసకు దెబ్బ తగిలడంతో పాటు ఎడుమ చేతి వేళ్లు విరిగిపోయాయి. 108 సిబ్బంది చికిత్స నిమిత్తం రిమ్స్‌కు తరలించినట్లు ఈఎంటీ శ్రీనివాస్, పైలెట్ రాములు తెలిపారు.

లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారం

భీంపూర్: భీంపూర్ పోలీసుల శ్రద్ధతో లోక్ అదాలత్‌లో మంగళవారం ఓ కేసు పరిష్కారమయింది. రైటర్ దశరథ్ వివరాల ప్రకారం.. 2017 ఏప్రిల్‌లో భీంపూర్ పాఠశాలలో చదువుతున్న బాలుడు కుడిమెత రాహుల్ బడి నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో మోటార్ సైకిల్‌పై అటుగా వెళ్తున్న ధాగోని ప్రవీణ్ (మెదక్ జిల్లా) బాలుడిని ఢీకొట్టాడు. గాయాలైన బాలుడిని దవాఖానలో చేర్చి బాధ్యుడిపై భీంపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. బాలుడి తండ్రి కుడిమెత భారత్, నిందితుడు రాధగోని ప్రవీణ్‌ను పోలీసులు లోక్ అదాలత్‌లో హాజరుపర్చగా వారు రాజీ పడ్డారు. కేసులో ఇరు వర్గాలూ సహకరిస్తే వారికి వ్యయ ప్రయాసలు తగ్గుతాయని సీఐ మల్లేశ్ సూచించారు.

మల్లేశ్‌కు సీఐగా ఉద్యోగోన్నతి



కొంక మల్లేశ్

మామడ : మండల ఎస్సై కొంక మల్లేశ్‌కు సీఐగా ఉద్యోగోన్నతి లభించింది. ఈయన రెండు సంవత్సరాల నాలుగు నెలల పాటు మామడ పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పలువురు ఎస్సైలను ఉద్యోగోన్నతి కల్పించడంతో మల్లేశ్‌ను ఆదిలాబాద్ జిల్లా స్పెషల్ బ్రాంచ్ సీఐగా బదిలీ చేశారు. మామడ ఇన్‌చార్జి ఎస్సైగా ఏఎస్సై నర్సయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

సీఐ మహేందర్‌రెడ్డికి సన్మానం



సీఐ మహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న పోలీసు సిబ్బంది

లక్ష్మణచాంద: మండల ఠాణాలో ఎస్సైగా పనిచేస్తూ సీఐగా ఉద్యోగోన్నతి పొందిన మహేందర్‌రెడ్డిని పోలీసు సిబ్బంది సన్మానించారు. హైదరాబాద్ ఇంటలిజెన్స్ విభాగానికి ఆయన బదిలీ అయిన విషయం తెలిసిందే. ఆయన బుధవారం పోలీస్‌స్టేషన్ నుంచి రిలీవ్ ఆయ్యారు. ఏఎస్సైగా పనిచేస్తున్న సాజిద్ అలీకి ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

నిర్మల్‌టౌన్: పుణె జిల్లా భీమాకోరెగాం ద్విశతాబ్ది ఉత్సవాల్లో అల్లర్లు సృష్టించిన వారిని శిక్షించాలని అఖిల భారత ఎస్సీ, ఎస్టీ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా కమిటీ నాయకులు డి. రాములు, ప్రధాన కార్యదర్శి రాజన్న డిమాండ్ చేశారు. దోషులను అరెస్ట్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి





నిర్మల్‌లో జరిమానా విధిస్తున్న ఎస్సై చంద్రశేఖర్, టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్న అధికారులు

నిర్మల్ క్రైం: వాహనదారులందరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి ప్రమాదాలను పూర్తిగా అరికట్టకట్టాలని ట్రాఫిక్ ఎస్సై చంద్ర శేఖర్ అన్నారు. బుధవారం నిర్మల్ పట్టణంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పట్టణంలోని మంచిర్యాల్ చౌరస్తా, ఈద్‌గాం చౌరస్తా, బైల్‌బజార్, పాత, కొత్త బస్టాండ్ ఏరియాల్లో హెల్మెట్, వాహనాల ధ్రువ పత్రాలు లేకుండా వాహనాలను నడుపుతున్న 30 మందిపై కేసులు నమోదు చేసి, వీరి వద్దనుంచి రూ.4500 జరిమానా విధించారు. వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలను నడపాలని సూచించారు.నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

రోడ్డు భద్రతపై అవగాహన

సోన్: మండలంలోని గంజాల్ టోల్‌ప్లాజా ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రతి ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను తప్పనిసరిగా ధరించి వాహనం నడుపాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఫారెస్టు అధికారి మధుసూదన్‌రెడ్డి, పీఆర్‌వో మెరుగు సత్యనారాయణ, పెట్రోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న రోగికి యువకుడి రక్తదానం



402ఎన్‌ఆర్‌ఎల్03 ఏ.రక్తదానం చేస్తున్న సందీప్

నిర్మల్ క్రైం : యాకర్‌పెల్లి గ్రామానికి చెందిన నర్సవ్వ అనారోగ్యంతో పట్టణంలోని ఏరియా దవాఖానలో చికిత్స పొందుతోంది. వైద్యం కోసం ఆమెకు బీ నెగెటివ్ రక్తం అవసరం అని వైద్యులు తెలిపారు. బ్లడ్ బ్యాంక్‌లో బీ నెగెటివ్ రక్తం అందుబాటులో లేకపోవడంతో ఐదు రోజులుగా రక్తదాత కోసం ఎదురు చూస్తున్నారు. కలెక్టర్ గన్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న పెంట సందీప్ ఏరియా దవాఖానకు వచ్చి బుధవారం రక్తదానం చేశారు. రోగికి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడిన సందీప్‌ను, రక్తదానానికి కృషి చేసిన సంజీవ్‌ను కుటుంబీకులు, వైద్యులు తదితరులు అభినందించారు.

ప్రమాదవశాత్తు కందుల కుప్ప దగ్ధం

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంజి గ్రామానికి చెందిన చందులే పండిత్‌కు చెందిన కందులకుప్ప మంగళవారం రాత్రి ప్రమాదవశాత్తు కాలి బూడిదైంది. దీంతో రైతుకు రూ.50 వేల ఆర్థిక నష్టం జరిగిందని గ్రామస్తులు తెలిపారు. బుధవారం బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.... వ్యవసాయ భూమిలో సాగు చేసిన కందులపంట చేతికిరావడంతో మంగళవారం కోత కోసి కందులకుప్ప ఏర్పాటు చేశారు. సాయంత్రం వరకు వ్యవసాయ పనులు చేసి ఇంటికి వెళ్లారు. రాత్రి ప్రమాదవశాత్తు కందులకుప్పకు మంటలు అంటుకోవడం చూసిన గ్రామస్తులు అటువైపుగా పరుగులు తీశారు. అప్పటికే కందులకుప్పకు మంటలు వ్యాపించి పూర్తిగా కాలిపోయింది. మండల రెవెన్యూ అధికారులతోపాటు ఎస్సై గంగారామ్‌కు సమాచారం అందించామని తెలిపారు.



కాలిబుడిదైన కందులకుప్ప

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లతో ఎస్సై రాంనర్సింహారెడ్డి

నర్సాపూర్ (జి): అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను బుధవారం సాయంత్రం పట్టుకున్నట్లు ఎస్సై రాంనర్సింహారెడ్డి తెలిపారు. అర్లి (కె) సుద్దవాగు నుంచి అక్రమంగా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లను అర్లి గ్రామం వద్ద మాటు వేసి పట్టుకున్నట్లు ఆయన తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం తహసీల్దార్ నర్సయ్యకు అప్పగించినట్లు చెప్పారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

వరి నారు రక్షణకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

నర్సాపూర్ (జి): రబీలో వరి సాగు చేసే రైతులు నారు రక్షణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈవో అక్షయ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని నందన్ వ్యవసాయ క్షేత్రాల్లో వరి నారును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ యాసంగి సాగులో జింకు లోపాలు అధికంగా ఉంటాయని తెలిపారు. దీని నివారణకు లీటరు నీటిలో రెండు గ్రాముల జింకు సల్ఫేట్‌ను కలిపి పిచికారి చేయాలని సూచించారు. నారు వేసే ఏడు రోజుల ముందు ఒక గుంటకు 400 గ్రాముల కార్బోఫ్యూరల్ పొడి ఇసుకలో కలిపి చల్లడంతో కాండం తొలిచే పురుగులను నివారించవచ్చని తెలిపారు. వివరాలకు కార్యాలయంలోని సంప్రదించాలన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సారంగాపూర్: జామ్ గ్రామానికి చెందిన ఆర్‌ఎంపీ నాయిడి భూమన్న తల్లి ధర్మవ్వ, వంజర్ గ్రామానికి చెందిన చాకలి భూమన్న అనారోగ్యంతో, వంజర్ గ్రామానికి చెందిన మర్రి చరణ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కటుంబ సభ్యులను బుధవారం వైద్యురాలు స్వర్ణారెడ్డి పరామర్శించారు. మృతికి కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈమె వెంట ఏబీఆర్ ట్రస్టు నాయకులు డేవిడ్, రాంరెడ్డి, కుంట శ్రీను, సాయి చరణ్, భూపాల్, సందీప్ ఉన్నారు.

గుంతల రోడ్డును బాగు చేయండి



పగుళ్లు తేలిన అక్కాపూర్- ముఠాపూర్ బీటీ రోడ్డు

సోన్: నిర్మల్ మండలంలోని ముఠాపూర్ వద్ద కొన్ని నెలల క్రితం వేసిన బీటీ రోడ్డు గుంతలు పడడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రోడ్డు గుండా నిత్యం పదుల సంఖ్యలో నిర్మల్ నుంచి ముఠాపూర్, కూచన్‌పెల్లి, సోన్ తదితర గ్రామాలకు వెళ్తుంటారు. వెంటనే ఈ గుంతలకు మరమ్మతులు చేయాలని వాహనదారులు, గ్రామస్తులు కోరుతున్నారు.

అనర్హులపై చర్యలు తీసుకోవాలి

నిర్మల్‌టౌన్: నిర్మల్ పట్టణంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వం ఇండ్ల స్థలాలను కేటాయిస్తే దాన్ని కొందరు విక్రయించుకుంటున్నారని, ఇటువంటి వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ శంకర్‌కు స్థానిక కౌన్సిలర్ హసినాబేగం ఉస్మాన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇండ్ల స్థలాలను అమ్మకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జావిద్, ఉస్మాన్, సత్యనారాయణ, లింబాద్రి తదితరులు పాల్గొన్నారు.

నిర్దేషించిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తిచేయాలి

లక్ష్మణచాంద: మరుగుదొడ్ల నిర్మాణానికి నిర్దేషించిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఉపాధిహామీ ఏపీడీ కోంఢ్ర నర్సయ్య అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని ఉపాధి హామీ కార్యాలయంలో క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తిచేయాలని సూచించారు. ఉపాదిహామీ పథకంలో నిర్వహిస్తున్న పనుల వివరాలను అడిగారు. ఎక్కువమంది కూలీలు పనిలో పాల్గొనేలాచర్యలు ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీవో దివ్య, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సీసీలు, క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

ముంపు బాధితులను ఆదుకుంటాం



చెరువు పరిసర ప్రాంతాలను పరిశీలిస్తున్న కలెక్టర్ దివ్య

బజార్‌హత్నూర్ : దేగామ ఆనకట్ట నిర్మాణంలో భాగంగా ముంపునకు గురైన ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ దివ్య దేవరాజన్ అన్నారు. మండలంలోని ముంపు గ్రామమైన దేగామను బుధవారం సందర్శించారు. చెరువును పరిశీలించి గ్రామంలో కలియతిరిగి అక్కడి పరిస్థితులను స్వయంగా గ్రామస్తులను అడిగి తెలుసుకుంటూ గ్రామంలోని శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లను పరిశీలించారు. గ్రామస్తులు కలెక్టర్‌కు తమ గోడును వెల్లబోసుకున్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలం వెల్లదీయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని వాపోయారు. సంవత్సరాలు గడుస్తున్నా తమ బాధలను ఎవరూ పట్టించుకొనే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలోని బాధితులందరికీ నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమకు నష్టపరిహారంతో పాటు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు.

దీంతో స్పందించిన కలెక్టర్ ప్రాజెక్టు నిర్మాణ దశలో ఉన్న అప్పటి జిల్లా పాలనాధికారి వికాస్ రాజ్ ఒకానొక సందర్భంలో ఈ గ్రామం గురించి చర్చించినప్పుడు ఈ విషయం తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ప్రస్తుతం ఇదే జిల్లాకు తాను కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించడంతో సమస్య పరిష్కరించి ఇందిరా ఆవాస్ యోజన పథకం కింద ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టే విధంగా ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దుర్వ లక్ష్మణ్, ఎంపీపీ రాంరెడ్డి, ఆర్డీవో సూర్యనారాయణ, ఇరిగేషన్ ఈఈ సుశీల్, డీఈ భీంరావు, జేఈ ప్రేంసింగ్, తహసీల్దార్ రాజేందర్‌సింగ్, ఎంపీడీవో శంకర్, వ్యవసాయాధికారి ప్రమోద్‌రెడ్డి, పీఆర్ ఏఈ ఉదయ్, టీఆర్‌ఎస్ మండల కన్వీనర్ నానం రమణ,యువజన సంఘం సభ్యులు,గ్రామస్తులు రాజారాం, రాజేశ్వర్, నరేశ్, సకేశ్, లింగన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయిపూలే చిత్రపటానికి నివాళులు

దేగామ గ్రామంలోని అంబేద్కర్ భవనంలో బుధవారం అంబేద్కర్ యువజన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో కలెక్టర్ దివ్య దేవరాజన్ సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

గిరిజన రైతులు సంఘాలుగా ఏర్పడాలి

బోథ్, నమస్తే తెలంగాణ: గిరిజన రైతులు సంఘాలుగా ఏర్పడాలని డీఆర్‌డీవో రాథోడ్ రాజేశ్వర్ సూచించారు. బుధవారం మండలంలోని పార్డీ (బీ) గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 మంది రైతులు కలిసి ఒక సంఘంగా ఏర్పాటు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. సంఘాలుగా ఏర్పడిన వారికి 90 శాతం సబ్సిడీపై డెయిరీ ఫాంలు మంజూరు చేస్తామన్నారు. సొంత వ్యవసాయ భూమి ఉన్నవారికి మాత్రమే ఈ అవకాశం ఉందన్నారు. వ్యవసాయంతో పాటు పాడిపరిశ్రమ అభివృద్ధి కోసం ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. అనంతరం గ్రామంలో నిర్మించుకుంటున్న మరుగుదొడ్లను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని సూచించారు. ఉపాధి నర్సరీని పరిశీలించారు. ఆయన వెంట ఏపీవో శ్రీనివాస్, టీఏలు శంకర్, వినోద్,ఎఫ్‌ఏలు, రైతులు ఉన్నారు.



రైతులతో మాట్లాడుతున్న డీఆర్‌డీవో రాజేశ్వర్

కష్టపడే వారికి తప్పక గుర్తింపు

ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు నీలాబాయి



నీలా బాయిని సన్మానిస్తున్న టీఆర్‌ఎస్ నాయకులు

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : ఎస్సీ,ఎస్టీ కమిషన్‌లో తనను సభ్యురాలిగా నియమించడంపై నీలాబాయి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పాలశీతలీ కరణ కేంద్రంలో బుధవారం టీఆర్‌ఎస్ నాయకులు నీలాబాయిని అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు పార్టీలోనే కొనసాగుతూ ఉద్యమంలో సైతం పాలు పంచుకున్నానని గుర్తు చేశారు. తన సేవలను గుర్తించి సీఎం కేసీఆర్ ఎస్సీ,ఎస్టీ కమిషన్‌లో సభ్యురాలిగా నియమించడం ఆనందంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రులు జోగురామన్న, ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఆదివాసీ మహిళకు చోటు కల్పించడం గర్వకారణం అన్నారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వాలు ఆదివాసీ మహిళలకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు ఇవ్వలేదని తెలిపారు. కేవలం సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ ఉద్యమంలో పాల్పంచుకున్న ప్రతి ఒక్కరికి గుర్తింపు ఇచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ రైతు విభాగం నాయకుడు బాలురి గోవర్ధన్‌రెడ్డి, ఇజ్జగిరి నారాయణ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బండారి సతీశ్, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, కౌన్సిలర్ శ్రీదేవి, మంచుకట్ల ఆశమ్మ పాల్గొన్నారు.

ఆదివాసీ మహిళకు గుర్తింపు ఇచ్చిన సీఎం

ఎదులాపురం : తెలంగాణ ఉద్యమ సమయంలో కీలక పాత్రపోషించిన వారందరికీ ముఖ్యమంత్రి కేసీఆర్ తగిన గుర్తింపు ఇస్తున్నారని మావల సర్పంచి ఉష్కం రఘుపతి, మావల మండల అధ్యక్షుడు నల్ల రాజేశ్వర్ అన్నారు. బుధవారం మావల మండలంలోని రాంనగర్‌లోని టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలైన లీలాబాయికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోథ్ నియోజకవర్గం సిరికొండ మండలంలోని రాయిగూడకు చెందిన ఆదివాసీ మహిళకు ఎస్సీ,ఎస్టీ మహిళ కమిటీ సభ్యురాలిగా గుర్తింపు ఇవ్వడం ఎంతో గర్వకారణం అన్నారు. బంగారు తెలంగాణ కేవలం సీఎం కేసీఆర్‌తోనే సాధ్యం అవుతుందన్నారు. ఉద్యమ సమయంలో కీలక పాత్రపోషించిన, పోరాడిన వారందరికి గుర్తింపు ఇచ్చిన నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు రాంకుమార్, కోశాధికారి సూర్యభాన్, ఎంపీటీసీ దమ్మపాల్, నాయకులు అనిల్ కామ్లే, సురేందర్, రాజు, సతీశ్, తదితరులు ఉన్నారు.



రాంనగర్‌లో నీలాబాయికి సన్మానం

బోథ్

వైభవంగా జగదాంబదేవి ఆలయ వార్షికోత్సవం

- బోగ్ భండారా నిర్వహించిన గ్రామస్తులు
- నాయకుల ప్రత్యేక పూజలు

బోథ్, నమస్తే తెలంగాణ : మండలంలోని దేవులనాయక్‌తండాలో బుధవారం జగదాంబదేవి ఆలయ వార్షికోత్సవం కన్నుల పండువగా జరిగింది. గ్రామ సమీపంలోని గుట్టపై ఉన్న ఆలయంలో ప్రేమ్‌సింగ్ మహరాజ్ పుణ్యతిథిని పురస్కరించుకుని రాథోడ్ లక్ష్మణ్ మహరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మొదట గ్రామస్తులంతా బోగ్ భండారా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూజలు చేశారు. కార్యక్రమానికి గ్రామంతో పాటు పూల్‌సింగ్‌తండా, సంపత్‌నాయక్‌తండా, చింతల్‌బోరి, పార్డీ (కే), సాకెర, సూర్యనగర్, సానాల గ్రామాలకు చెందిన భక్తులు హాజరయ్యారు. టీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, పోలీసులు హాజరై జగదాంబదేవికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో చింతల్‌బోరి సర్పంచి రాథోడ్ చంద్రకళ, రాథోడ్ సకారాం, జాదవ్ రాంకిషన్, ఆలయ కమిటీ అధ్యక్షుడు రాథోడ్ మంగులాల్, బాబులాల్, విజయ్, రాథోడ్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



పూజలు చేస్తున్న నాయకులు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



స్ప్రింక్లర్ సెట్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ లక్ష్మీ

బోథ్, నమస్తే తెలంగాణ : రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని బోథ్ మండలాధ్యక్షురాలు గంగుల లక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో 75 శాతం సబ్సిడీపై సరఫరా అయిన స్ప్రింక్లర్ సెట్‌లను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ... రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. రుణమాఫీ, రాయితీపై విత్తనాలు, ఎరువులు, 24 గంటల కరెంట్ సరఫరా, వచ్చే వానాకాలం పంట నుంచి ఎకరానికి రూ 4 వేల ఆర్థిక సహాయం వంటి పథకాలు అమలు చేస్తోందన్నారు. రైతులు స్ప్రింక్లర్ సెట్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలానికి 450 సెట్‌లు మంజూరు కాగా ఇప్పటి వరకు 132 సెట్‌లు పంపిణీ చేశామన్నారు. మిగిలిన వారికి త్వరలోనే వస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బీ అప్పారావ్, ఉద్యానవన శాఖాధికారి శ్రీనివాస్, హెచ్‌ఈవో సీహెచ్ భూమయ్య, పొచ్చెర, కన్నుగుట్ట గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ఆర్‌బీఎస్‌కే కింద పిల్లలకు వైద్య పరీక్షలు

భీంపూర్ :
రాష్ట్రీయ బాల్ స్వస్త కార్యక్రమం కింద మంగళవారం భీంపూర్ మండలం పుర్కాగూడ పాఠశాలలో పిల్లలకు వైద్యపరీక్షలు చేశారు. 6 –18 ఏళ్ల వయసు పిల్లలకు వివిధ పరీక్షలు చేసి కార్డులు అందజేశారు. ప్రతి పాఠశాలలో ఈ కార్యక్రమం కింద వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ తెలిపారు. వైద్య పరీక్షలలో డాక్టర్ రమాదేవి, సిబ్బంది సంతోష్, గంగాధర్, సుశీల, సుజాత, జ్యోతి తదితరులు ఉన్నారు.

సావిత్రి బాయిఫూలే జయంతి

బజార్‌హత్నూర్ : మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బుధవారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో తొలిమహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా హాజరైన జడ్పీటీసీ మునేశ్వర్ నారాయణ, ఎంపీడీవో శంకర్ మాట్లాడారు. సావిత్రిబాయిపూలే చేసిన సేవలను కొనియడారు. అధ్యక్షుడు భగత్ బాపురావు, ప్రధానకార్యాదర్శి మాడావి కొండు, ఉపాధ్యక్షులు రాజశేఖర్, రాజేందర్, సోనేరావు, కస్తూర్బా పాఠశాల సిబ్బంది.టీఆర్ఎస్ పార్టీ జిల్లా సభ్యులు ఎట్టం రాములు, తుడందెబ్బ జిల్లా కార్యదర్శి నైతం రమేశ్, అంబేద్కర్ సంఘం సభ్యులు జగదీశ్వర్, ప్రభాకర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్పీటీసీ

భీంపూర్‌లో...

భీంపూర్ : తాంసి, భీంపూర్ మండలాల్లో సావిత్రిబాయి పూలే 187వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా మహానీయురాలు జాతికి అందించిన సేవలు అనన్య సామాన్యమని ఈ సందర్భంగా మాలీ సంక్షేమ సంఘం ప్రతినిధి గంగారాం గుర్తుచేశారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. జయంతి వేడుకల్లో పొచ్చన్న, రాములు, సుకుమార్ సామాజిక వర్గ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.

ఇన్కర్‌పల్లెలో సిద్ధేశ్వర్ సంస్థాన్ వార్షికోత్సవం

బోథ్, నమస్తే తెలంగాణ : మండలంలోని ఇన్కర్‌పల్లె (పట్నాపూర్)లో సద్గురు పూలాజీబాబా సిద్ధేశ్వర్ సంస్థాన్ పదో వార్షికోత్సవాన్ని ఈ నెల 5, 6 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ధ్యానకేంద్ర కమిటీ వారు ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజున పూజాదికార్యక్రమాలతో పాటు భజన బృందాలతో భజన కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. రెండో రోజున పూలాజీబాబా అమృతవాణి ప్రవచనాలు ఉంటాయని పేర్కొన్నారు.

భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

నిరంతర ఉపాధి కల్పిద్దాం

భీంపూర్ : తాంసి, భీంపూర్ మండలాల్లోని 23 పంచాయతీలు, అనుబంధ గ్రామాల పరిధిలో జాబు కార్డు ఉన్న కుటుంబాలన్నింటికీ నిరంతర ఉపాధి కల్పించేందుకు బాధ్యత తీసుకుందామని ఎంపీడీవో ఆకుల భూమయ్య అన్నారు. తాంసి మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇప్పటికే ఉపాధిహామీ పథకం కింద పూర్తయిన వివిధ పనులకు బిల్లులు చెల్లింపు క్రమంలో క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలు మరింత శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గొర్రెలు, పశువుల పాకలకు సంబంధించి షెడ్ల నిర్మాణాలు జరిగేలా చూడాలన్నారు. టీఏలు గణేశ్, రాజు, ఎఫ్ఏలు, కార్యదర్శులు పాల్గొన్నారు.

చెత్త సేకరణకు ట్రాలీ ఆటో కొనుగోలు

బోథ్, నమస్తే తెలంగాణ : మండలంలోని కౌఠ (బీ) గ్రామంలో చెత్త సేకరణకు ట్రాలీ ఆటో కొనుగోలు చేయాలని తీర్మానం చేశారు. బుధవారం సర్పంచి కల్లెం గీతారెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ట్రాలీ ఆటో కొనుగోలుతో పాటు సింగిల్ ఫేజ్ మోటార్ల బోరుబావుల వద్ద 2000 లీటర్ల సామర్థ్యం గల ప్లాస్టిక్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గ్రామంలో ఎప్పటికప్పుడు పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టాలని తీర్మానించారు. ఉప సర్పంచి ఎస్ రాంరెడ్డి, కే మురళీమనోహర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అంజయ్య, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు ఇచ్చోడ బంద్

ఇచ్చోడ : మహారాష్ట్రలోని కోరేగావ్‌లో దళితులపై జరిగిన హింసాత్మక సంఘటనకు నిరసిస్తూ గురువారం ఇచ్చోడ బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఇచ్చోడ మండల దళిత సంఘాల నాయకులు తెలిపారు. బుధవారం సాయంత్రం ఇచ్చోడలో దళిత సంఘాల నాయకులు విలేకరులతో మాట్లాడారు. దళితులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. భౌతిక దాడులకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కృష్ణకుమార్, నర్వాడే రమేశ్, సోఫాన్ సూర్యకాంబ్లే, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

బోథ్, నమస్తే తెలంగాణ : బోథ్ మండల కేంద్రం సమీపంలోని లాల్‌పిచ్ మైదానంలో రాహుల్‌గాంధీ యువ సేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాజీవ్‌గాంధీ స్మారక క్రికెట్ పోటీలు బుధవారం ప్రారంభమయ్యాయి. పోటీలను కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి జాదవ్ అనిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆటల పోటీలతో స్నేహభావం పెరుగుతుందన్నారు. రాజుయాదవ్, మల్లెపూల సత్యనారాయణ, సదానందం, మాజీ జడ్పీటీసీ చిల్కూరి సంటెన్న, కట్టా భూమేశ్ పాల్గొన్నారు.



పోటీ ప్రారంభిస్తున్న దృశ్యం

మండల సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న అధికారి

బజార్‌హత్నూర్ : మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. ప్రారంభ సమయంలో ఎంపీపీ, వైస్ ఎంపీపీలు గైర్హాజరు కావడంతో ఒక దశలో వాయిదా వేసేందుకు నిర్ణయించారు. కానీ ఎంపీటీసీల కోరం ఉండడంతో గోకొండ ఎంపీటీసీ మాడవి లక్ష్మి అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని అయా శాఖల అధికారులు హాజరై వారి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. మండలంలో అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు నాయకులు సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మునేశ్వర్ నారాయణ, ఎంపీడీవో శంకర్, తహసీల్దార్ రాజేందర్‌సింగ్, విద్యాధికారి శ్రీకాంత్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మాల సంక్షేమ సంఘం క్యాలెండర్ విడుదల



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం సభ్యులు

నేరడిగొండ : మాల సంక్షేమ సంఘం మండల శాఖ నూతన క్యాలెండర్‌ను బుధవారం ఆ సంఘం మండల అధ్యక్షుడు బోడ అడెల్లు ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నేరడిగొండలో ఆ సంఘం సభ్యులతో కలిసి విడుదల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ పాలిత సమాజం కోసం సంస్థాగత వ్యవస్థలు నిర్మాణం కావాలన్నారు. ఇలాంటి సమాజం కోసం ప్రతి వ్యక్తి పాటుపడాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు మద్దెల చందర్, ఏఎంసీ వైస్ చైర్మన్ దావుల భోజన్న, అనుపట్ల సంజీవ్, బద్దుల గంగాధర్, పట్టెపు సురేశ్, నారాయణస్వామి, ఆకుల అశోక్, నక్క మహేందర్, మద్దెల అడెల్లు, జీఆర్ కుర్మె, పట్టెపు లక్ష్మణ్, చంటెన్న, మద్దెల నారాయణ, ఏరు రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పరధాన్ పురోహిత్ కార్యవర్గం ఎన్నిక

సిరికొండ : మండలంలోని ఆదివాసీ పరధాన్ పురోహిత్ సమాజ్ సంఘం మండల కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని హనుమాన్ మందిర్‌లో కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కుమ్రం జంగుబాబు, ఉపాధ్యక్షుడిగా పెందూర్ ఆనంద్‌రావు, ప్రధాన కార్యదర్శిగా మారుతి, కార్యదర్శిగా విక్రం, రాజారాం, కోశాధికారిగా గోపాల్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకోడానికి సహకరించిన పరధాన్ ఆదివాసీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సంఘానికి సంబంధించిన పనులను సక్రమంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై దృష్టి సారించాలి

నేరడిగొండ : ప్రభుత్వం ఓడీఎఫ్ కింద చేపడుతున్న ఇంటింటికీ మరుగుదొడ్డి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో మహ్మద్ రియాజొద్దీన్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇంటింటికీ మరుగుదొడ్ల నిర్మాణం ఈ నెల ఆఖరు వరకు పూర్తి చేయాల్సిన అవసరం సంబంధిత అధికారులు, సిబ్బందిపై ఉందన్నారు. అందుకే గ్రామ పంచాయతీల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టడం ద్వారా గ్రామాల్లో శుభ్రమైన వాతావరణం నెలకొంటుందన్నారు. అందుకే అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో బహిరంగ మలవిసర్జనకు స్వస్తి పలికి వందశాతం మరుగుదొడ్లు నిర్మించుకునేల చూడాలన్నారు.

ఉట్నూర్

లంబాడీ ఉపాధ్యాయులు రావొద్దు

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : మండలంలోని లక్కారం ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలలకు లంబాడీ ఉపాధ్యాయులు రావొద్దని లక్కారం గ్రామ గిరిజనులు డిమాండ్ చేశారు. బుధవారం పాఠశాల విధులకు హాజరైన ఉపాధ్యాయులను ఇంటికి వెళ్లాలని గిరిజన మహిళలు డిమాండ్ చేస్తూ పాఠశాల ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలోనే పాఠశాలలకు రావొద్దని గ్రామ సభ ద్వారా తీర్మానం ఇచ్చినప్పటికీ ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న ఉట్నూర్ ఎస్సై సాయన్న సంఘటన స్థలానికి చేరుకొని గిరిజనులతో మాట్లాడి శాంతింపజేశారు. రేపటి నుంచి విధులకు హాజరుకావొద్దని సూచిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోయారు. పోలీసులు ముందస్తు జాగ్రత్తగా పోలీసు బందోబస్తు నిర్వహించారు.


గాలికుంటు నివారణ టీకాలు వేయించాలి



టీకాలు వేస్తున్న దృశ్యం

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : పశువులకు వ్యాధులు సోకకుండా గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని పశువైద్యాధికారి సురేశ్, రాజ్‌కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఉట్నూర్, శ్యాంపూర్ గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సకాలంలో మందులు అందజేస్తూ పశుపోషణకు అవసరమైన సలహాలు సూచనలు ఇస్తుందన్నారు. పశుపోషణ ద్వారా అధిక లాభాలు పొందవచ్చని దీనిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. సీజన్ ప్రకారం వచ్చే వ్యాధులు వాటి నివారణలను సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



వివరాలు సేకరిస్తున్న బొర్రన్న

ఇంద్రవెల్లి : మండలంలోని గౌరాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చిత్తబటా గ్రామంలో విద్యుదాఘాతంతో మృతి చెందిన కోవ సంగీత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వ్యవసాయ సంక్షోభం రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు బొర్రన్న అన్నారు. బుధవారం మండలంలోని చిత్తబటా గ్రామానికి ఆయన వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంఘటన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో మృతి చెందిన సంగీత కుటుంబానికి 4 లక్షల రూపాయలు పరిహారంగా ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తుడుందెబ్బ మండల కమిటీ ఎన్నిక

ఇంద్రవెల్లి : తుడుందెబ్బ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల కమిటీ ఎన్నిక సమావేశం నిర్వహించారు. తుడుందెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉయిక సంజీవ్ హాజరయ్యారు. మండల కమిటీ నూతన అధ్యక్షుడిగా మెస్రం నాగ్‌నాథ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోతులతో పరేషాన్

- పంటలను నాశనం చేస్తున్న వానరాలు
- ఆందోళనలో రైతులు



మొక్కజొన్న పంటను నాశనం చేసిన దృశ్యం



కోతుల మంద

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : ఆరుగాలం కష్టించి పంటలు పండించి చేతికొచ్చే సమయంలో కోతులు పంటలపై పడి నష్టం చేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని శ్యాంపూర్, నాగాపూర్ గ్రామాల్లో కోతులతో రైతులు చాలా నష్టపోతున్నారు. గ్రామాల్లో వేసిన మొక్కజొన్న, జొన్న, కందులు చేతికొచ్చే సమయంలో వందలాది కోతుల మంద పంటలపై దాడి చేస్తున్నాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఒంటరిగా ఉన్న రైతులపై దాడి కూడా చేస్తున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వందలాది కోతుల మందను పంటల నుంచి రక్షించుకునేందుకు ముగ్గురు, నలుగురు పంటలకు కాపలా ఉండాల్సిన అవసరం వస్తుందని రైతులు పేర్కొంటున్నారు. పెంకుటిళ్లపై కోతులు ఇష్టారాజ్యంగా ఎగురుతూ పెంకలను తొలగిస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. కోతుల మందతోనే పరిస్థితి ఇలా ఉంటే రానున్న రోజుల్లో మంద చాలా వరకు పెరిగే అవకాశముందని అటవీ శాఖ అధికారులు స్పందించి వెంటనే కోతులను పట్టి అడవులకు తరలించాలని గ్రామస్తులు, రైతులు కోరుతున్నారు.


చేతికచ్చే పంటను నాశనం చేస్తున్నాయి



నాకున్న మూడెకరాల్లో పూర్తిగా మొక్కజొన్న పంటను వేశాను. అయితే ఈ మధ్య కాలంలో పంట చేతికస్తుందని సంతోషంగా ఉన్న సమయంలో కోతులు విపరీతంగా పంటను నాశనం చేస్తున్నాయి. ఇప్పుడిప్పుడే కర్రలను కంకి పుడుతున్న సమయంలో కోతులు వాటిని తింటూ కర్రలను నాశనం చేస్తున్నాయి.దీంతో చాలా నష్టం చేకూరుతుంది. అటవీ శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

–దావులె బాలాజీ(నాగాపూర్ రైతు)

పెంకులు మూడు సార్లు మార్చా



గ్రామంలో కోతులు చాలా పెరిగిపోయాయి. గతంలో కొంత కాలంలో కొన్ని మాత్రమే వచ్చేవి కానీ అవి ఇప్పుడు ఏకంగా వందల సంఖ్యలో పెరిగిపోయాయి. పంటలను నాశనం చేయడంతో పాటు ఇండ్లపై కూడా దాడులు చేస్తున్నాయి. నా పెంకుటిళ్లపై చాలా సార్లు పెంకలను తొలగించాయి. ఇక మార్చలేక వదిలేశాను. ఇలానే ఉంటే వర్షా కాలంలో ఇల్లు ఉరుస్తూ తమకు ఉండడానికి ఇబ్బందులు తప్పవు.

–సిండే చాంద్‌రావు (నాగాపూర్ వాసి)

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

తలమడుగు : జిల్లాలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లరత్నాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పీఆర్‌టీయూ 2018 క్యాలెండర్లను తహసీల్దార్ అతికొద్దీన్, ఎంపీడీవో సునీత, ఎంఈవో కౌసల్యతో పాటు పీఆర్‌టీయూ సంఘం నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ ముందంజలో ఉందన్నారు. అందరి సహకారంతో పీఆర్‌టీయూ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు మంగారపు మహేందర్ యాదవ్, సంఘం నాయకులు ప్రకాశ్‌గౌడ్, సుక్‌దేవ్, దిలీప్‌రెడ్డి, సాగర్‌రావు, అభవ్, ప్రవీణ్, గంగయ్య, సుహాసిని, హేమలత పాల్గొన్నారు.

పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



వంటకాలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

తలమడుగు : మండల కేంద్ర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఫుడ్‌ఫెస్టివల్ అందరిని ఆకట్టుకున్నది. విద్యార్థులు ఇంటి నుంచి తయారు చేసుకొని తీసుకవచ్చిన వివిధ ఆహార పదార్థాలను హాజరైన వారు నిర్ణీత ధరలకు కొనుగోలు చేసి రుచి చూశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ అతికొద్దీన్, ఎస్సై సుబ్బారావు పిల్లలు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. తెలంగాణ గ్రామీణ ప్రాంత వంటకాలైన గుడాలు, గారెలు, బూరెలు, అరిసెలు, పాలకోవ తదితరాలను వండి వార్చారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నల్లరత్నాకర్‌రెడ్డి, మహేందర్ యాదవ్, సాగర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE AT: ADILABAD

E.P NO.172/2014
IN
O.S NO.84 / 2012

Between:
Deccan Grameena Bank Branch Municipal Complex
Presently Named as Telangana Grameena Bank, Adilabad
..Petitioner/Decree Holder

And:
1) Narepireddy Krishna Rao S/o: Ramanna (Died)
R/o: H.No: LIG.104, APHB Colony, Adilabad
2) Narepireddy Ram Babu S/o: N.Krishna Rao, MIGH-8, APHB Colony, Adilabad
..Respondent / Judt-Debtors

PROCLAMATION OF SALE BY PUBLIC AUCTION

Notice is here by given that under Rule 64 of Order XXI of the Code of Civil Procedure Code 1908.Where as the Petitioner/Decree Holder filed E.P No.172/2014 for recovery of amount of decree passed on 15-07-2013 against Judgement Debtors for a tune of Rs.5,99,374=00 as on 18-11-2016 plus costs and interest @ 6 % from 19-11-2014 till realization. An order has been passed by this court for the sale of the attached property mentioned in the schedule in satisfaction of the claim of the Decree holder in the said suit O.S NO.84/12.
In this case the below schedule property has been mortgaged with petitioner and subsequently the same was attached on 18-04-2016 and presently put to sale in public auction by the Hon'ble Senior Civil Judge at Adilabad .The present marked value of the land as per Sub Register office Adilabad is Rs. 57,84,775/-

SCHEDULE

S.No.	Village	Sy.No.	Area	BOUNDARIES
1	Mavala	Sy.No.133/1	Ac.3=38 Guntas	East: Road West: Land of Saleem,North: Part of Saleem, South:Land of Wahabuddin & Tirupath Reddy

The sale will be by public auction, and the property will be put up for sale specified in the schedule. The sale will be of the property of the judgement debtor No.2 above named as mentioned in the schedule. In the absence of any order of postponement, the sale will be held by Senior Civil Judge Adilabad at **10:30 A.M on the 12-02-2018 at Senior Civil Judge Adilabad.**
At the sale the public generally are invited to bid, either personally or by duly Authorized agent.No bid or on behalf of the judgement debtors above mentioned allowed however, will be accepted with the express permission of the court previously given. The following are the further.

CONDITIONS OF SALE

1. The particulars specified in the schedule have been stated to the best of the information of the court, but the court will no way answerable for any error, misstatement or omission in this proclamation.
2. The amount by which the biddings are to the increased shall be determined by the officer conducting the sale. In the event of any dispite arising as to the amount of bid, or as to the bidder, property shall at one be again put up to auction by court.
3. The highest bidder shall be declared to be the purchaser of property, Provided always that he is legally qualified to bid, and provided that it shall be in the discretion of the court or officer holding the sale to decline acceptance of the highest bid when the price offered appears so clearly inadequate as to make it advisable to do so.
4. For reasons recorded, it shall be in the discretion of the officer conducting the sale to adjourn it subject always to the provisions of rule 69 of Order XXI.
5. In the case of immovable property, the person declared to the purchaser shall pay **immediately after such declaration a deposit of 25 per cent on the amount of his purchase money** to the officer conducting the sale, and in default of such deposit the property shall forthwith be put up again and re-sold.
6. The full amount of the purchase-money shall be deposited before the court closes on the fifteenth day after the sale of the property execlusive of such day,or if the fifteenth day be a Sunday or other holiday,then on the first office day after the fifteenth day.
7. In default of payment of the balance of purchase-money within the period allowed, the property shall be re-sold after the issue of a fresh notification of sale.The deposit after defraying the expenses of the sale may if the Court thinks fit be forfeited to Government and the defaulting purchaser shall forfeit all claim to the property or to any part of the sum for which it may be subsequently sold.

**BY ORDER OF THE SENIOR CIVIL JUDGE
ADILABAD**

ఘనంగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప స్వామి విగ్రహానికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు



పడిపూజకు హాజరైన మాలధారులు, భక్తులు

ఖానాపూర్ : ఖానాపూర్ శాసనసభ్యురాలు అజ్మీరా రేఖా శ్యాంనాయక్ దంపతులు తమ స్వగృహంలో బుధవారం అయ్యప్ప పడిపూజ నిర్వహించారు. ఈ పూజలో నియోజకవర్గంలోని 7 మండలాల నుంచి పెద్ద సంఖ్యలో అయ్యప్ప మాలధారులు, భక్తులు పాల్గొన్నారు. శ్రీఅయ్యప్ప ఆలయ గురుస్వామి పిసుపాటి వెంకట పాపారావ్ శర్మ ఆధ్వర్యంలో పడిపూజ కన్నుల పండువగా జరిగింది. ఎమ్మెల్యే దంపతులు అయ్యప్ప విగ్రహానికి పంచామృతాభిషేకాలు చేసి ప్రతేక పూజలు నిర్వహించారు. నిర్మల్‌లోని శ్రీహరిహర స్వామి ఆలయ ప్రధాన గురుస్వామి శనిగారపు చిన్నయ్య స్వామి, గురుస్వాములు నవయుగ మూర్తి గురుస్వామి, పాకాల రాంచందర్ గురుస్వామి, అర్చకులు నిమ్మగడ్డ సందీప్ శర్మ, రాజు శర్మ, పిసుపాటి గణేశ్ శర్మ, కీర్తి రాఘవ శర్మ, శరత్ చంద్ర శర్మ దైవ క్రతువులు నిర్వహించారు.

మంచిర్యాల నుంచి వచ్చిన ఆర్కెస్ట్రా భజన బృందం ఆలపించిన భక్తి గీతాలు అలరించాయి. అనంతరం అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు కొత్తపెల్లి సురేశ్‌కుమార్, కారింగుల కిషన్, వి.కె.ప్రభాకర్, తుఫ్రాన్ కన్నయ్య, కారింగుల గంగాధర్, దుర్గి నారాయణగౌడ్ స్వామి, శెట్టి శ్యాంరావ్ స్వామి, అడిదెల రాజన్న స్వామి, రాజూరా సత్యం స్వామి, వీకే ప్రభాకర్ స్వామి, కంఠం రవీందర్, ఆలయ అర్చకులు లక్ష్మీనారాయణ, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి కృషిచేయాలి

ఐటీడీఏ చైర్మన్ కనక లక్కేరావు



పూజలు నిర్వహిస్తున్న ఐటీడీఏ చైర్మన్, ఐటీడీఏ ఏపీవో

నార్నూర్ : ఖాందేవ్ జాతర ప్రాముఖ్యతను ప్రభుత్వం గుర్తించి, ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఐటీడీఏ చెర్మన్ కనక లక్కేరావు అన్నారు. ఖాందేవ్ ఆలయంలో ఐటీడీఏ ఏపీవో కుమ్ర నాగోరావుతో కలిసి బుధవారం సందర్శించారు. తొడసం వంశీయులు వారిని సంప్రదాయబద్ధంగా ఆహ్వానించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయకమిటీ సభ్యులు వారిని శాలువాతో సన్మానించారు. ఆలయ అభివృద్ధి గురించి సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల దేవస్థానాలను ప్రభుత్వం గుర్తించి ఆలయాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. దేవస్థానాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జాతరను శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు. ఆయన వెంట మాన్కాపూర్ సర్పంచి తొడసం నాగోరావు, తొడసం వంశీయుల పీఠాధిపతి ఖమ్ము పటేల్, ఆలయ కమిటీ చెర్మన్ మెస్రం నానాజీ, సోనేరావ్, తొడసం గజానంద్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించుకునేలా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో

జైనథ్ : ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకునేలా చూడాలని జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి అధికారులు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశ మందిరంలో బేల, జైనథ్ మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వంద శాతం మరుగుదొడ్లు నిర్మించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల వారీగా లబ్ధిదారుల జాబితాను తయారు చేసి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవోలు రామకృష్ణారావు, మహేందర్, ఈవోపీఆర్డీ సంజీవ్‌రావు, ఏపీవో జగ్గేరావు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

కడెం : పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ బుధవారం ఆవిష్కరించారు. కడెం, దస్తురాబాద్ మండలాల పీఆర్టీయూ సంఘం నాయకులు ఖానాపూర్‌లోని ఎమ్మెల్యే గృహానికి వెళ్లి ఆమె చేతుల మీదుగా క్యాలెండర్లను ఆవిష్కరింపజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు, మాజీ అధ్యక్షుడు ఏనుగు అశోక్‌రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు అడ్డగూరి ప్రభాకర్, కడెం మండల అధ్యక్ష, కార్యదర్శులు జొన్నల రవీందర్, శ్రీనివాస్, దస్తురాబాద్ మండల అధ్యక్ష, కార్యదర్శులు కె. రమేశ్, బుచ్చన్న, నర్సయ్య, గంగన్న, మాణిక్యం, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు



రాజీవ్‌నగర్‌కాలనీ కేంద్రంలో స్టాక్ పరిశీలిస్తున్న దృశ్యం

గుడిహత్నూర్ : అంగన్‌వాడీ కేంద్రాల్లో సరుకుల పంపిణీల్లో అవకతవకలకు పాల్పడితే శాఖాపరంగా చర్యలు తప్పవని ఐసీడీఎస్ జిల్లా పర్యవేక్షకురాలు కస్తాల ప్రేమల అన్నారు. మండల కేంద్రంలోని జీపీ ఏరియా, జవహర్‌నగర్ కాలనీ, మన్నూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని శంభూగూడ సెంటర్ నుంచి 40 కిలో బియ్యం అక్రమంగా తరలిస్తుండగా గ్రామ యువకులు పట్టుకున్న సందర్భంగా ఆ సెంటర్ విజిట్ చేశారు. గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో విచారణ చేపట్టారు. ఈ విషయంపై సంబంధిత అంగన్‌వాడీ టీచర్ శోభను ప్రశ్నించగా ఆ బియ్యం మామిడిగూడ సెంటర్‌కు చెందిన బియ్యమని, అక్కడ టీచర్, ఆయాల లేకపోవడంతో ఇక్కడ ఉంచారని తెలిపింది. పొరపాట్లు చేయకుండా కేంద్రాన్ని సక్రమంగా నడపాలని అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. గర్భిణులకు, బాలింతలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలన్నారు. అమ్మఒడి, ఆరోగ్యలక్ష్మి, కేసీఆర్ కిట్ పథకాల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో పుష్పలత, జడ్పీటీసీ కేశవ్ గిత్తె, సర్పంచి జలంధర్, టీఆర్ఎస్ మండల కన్వీనర్ కరాడ్ బ్రహ్మానంద్, టీఆర్ఎస్ నాయకులు లింగంపెల్లి రాజేశ్వర్, గోవింద్, తదితరులు ఉన్నారు.

శిశుమందిరాలు క్రమశిక్షణకు నిలయాలు



హైజంప్ చేస్తున్న విద్యార్థి

బజార్‌హత్నూర్ : శిశుమందిరాలు క్రమశిక్షణకు నిలయాలని సర్పంచి పెందుర్ భీంబాయి అన్నారు. మండలంలోని జాతర్ల గ్రామంలోని మినీస్టేడియంలో శ్రీసరస్వతీ శిశుమందిర్ ప్రాథమిక,ఉన్నత పాఠశాలల జిల్లాస్థాయి క్రీడాపోటీలు బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచి హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. ఆదిలాబాద్, ఇచ్చోడ, ఉట్నూర్ తాలుకా పాఠశాలల విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ఆశ్రమ పాఠశాల హెచ్ఎం గోడం చందన్ బహుమతులు అందజేశారు. పాఠశాల హెచ్ఎం ఒర్రి వెంకటరమణ, నారాయణ రెడ్డి, పీఈటీ గోపాల్, పాఠశాల కమిటీ అధ్యక్షుడు నాగనాథ్, సభ్యులు రాజన్న, లింగన్న, జాంసింగ్, ఉపాధ్యాయులు డి.రమణ, అంగ శ్రీకాంత్, రాజేశ్వర్, నర్సారెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Who is sitting opposite to F ?



విజేత

Bank Specialist Officers Exam Special

Model Paper

G.RamaKrishna
Reasoning Faculty
Raghavendra Coaching Centre,
Ameerper, Hyd
9247345095



Directions (1-5): In the following questions, the symbols $, %, @, © and * are used with the following meaning as illustrated below:

'P % Q' means 'P is neither greater than nor smaller than Q'.
'P $ Q' means 'P is neither smaller than nor equal to Q'.
'P © Q' means 'P is neither greater than nor equal to Q'.
'P * Q' means 'P is not greater than Q'.
'P @ Q' means 'P is not smaller than Q'.
Now in each of the following questions, assuming the given statements to be true, find which of the three conclusions I, II and III given below them is/are definitely true and give your answer accordingly.

Q1. Statements: V © K, K @ B, B $ M
Conclusions:
I. V © BII. M © KIII. M © V
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q2. Statements: D * R, R % F, F $ T
Conclusions:
I. F % DII. F $ DIII. T © R
(a) Only I is true (b) Only II is true (c) Only III is true (d) Only either I or II is true (e) Only either I or II and III are true

Q3. Statements: N @ D, D * K, K $ A
Conclusions:
I. K @ NII. A © DIII. N $ A
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q4. Statements: K @ T, T $ N, N © R
Conclusions:
I. R $ KII. N * KIII. K $ N
(a) None is true (b) Only I is true (c) Only II is true (d) Only III is true (e) Only II and III are true

Q5. Statements: W % K, K © F, D $ F
Conclusions:
I. D $ KII. D $ WIII. F @ W
(a) Only I and III are true (b) Only I and II are true (c) Only II and III are true (d) All I, II and III are true (e) None of these

Directions (6-10): Study the following arrangement carefully and answer the questions given below:

4 K @ 1 E F © 2 H D % 3 8 B I M 6 * U W Y 5 $ 9 G J # 7 A

Q6. Which of the following is the eighth to the left of the nineteenth from the left end of the above arrangement?
(a) % (b) U (c) D (d) # (e) None of these

Q7. How many such consonants are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Q8. Four of the following five are alike in a certain way based on their positions in the above arrangement and so form a group. Which is the one that does not belong to that group?
(a) F 2 © (b) J G $ (c) W 5 Y (d) D 3 % (e) 5 9 $

Q9. If all the numbers in the above arrangement are dropped, which of the following will be the fourteenth from the left end?
(a) M (b) % (c) D (d) W (e) None of these

Q10. How many such symbols are there in the above arrangement, each of which is immediately preceded by a letter and immediately followed by a number?
(a) None (b) One (c) Two (d) Three (e) More than three

Directions (11-15): Study the following information carefully and answer the questions given below:

Eight persons, viz A, B, C, D, E, F, G and H are sitting around a circular table facing towards the centre of the table but not necessarily in the same order. Each of them has a different age viz. 21, 32, 19, 25, 27, 33, 20 and 16 but not necessarily in the same order.

A, who is16 year old, sits third to the left of E. The one who is 20 year old sits on the immediate right of A. D, who is 32 year old, sits second to the right of B. B does not sit adjacent to E. C, who is 19 year old, sits exactly in the middle of
the one who is 27 year old and the one who is 20 year old. G is 21 year old and sits second to the left of H who is 33 year old.

Q11. Who sitting third to the right of D?
(a) C (b) E (c) G (d) B (e) None of these

Q12.Who is sitting exactly between G and H?
(a) The one who is 27 year old (b) The one who is 32 year old (c) The one who is 25 year old (d) The one who is 21 year old (e) None of these

Q13. Who is sitting opposite to F?
(a) B (b)A (c) C (d) D (e) None of these

Q14. Who is sitting third to the right of a person who is 20 year old?
(a) The one who is 27 year old (b) The one who is 21 year old (c) The one whois 19 year old
(d)The one who is 16 year old (e) None of these

Q15 If G is related to H, and H is related to A, in the same way, F is related to?
(a) A (b) B (c) D (d) E (e) None of these

Directions (16-20): Read the following information carefully and answer the questions given below:

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule and generates stepwise outputs till the arrangement is complete following that rule.Following is an illustration of input and steps of rearrangement till the last step.

Input: he 65 will 17 punish 39 all 23 those 45 kite 42
Step I: 650 he will punish 39 all 23 those 45 kite 42 171
Step II: will 650 he punish 39 23 those 45 kite 42 171 all
Step III: 452 will 650 he punish 39 those kite 42 171 all 233
Step IV: those 452 will 650 punish 39 kite 42 171 all 233 he
Step V: 424 those 452 will 650 punish kite 171 all 233 he 395
Step VI: punish 424 those 452 will 650 171 all 233 he 395 kite
And Step VI is the last step of the input.
As per the rules followed in the above steps, find out the answer to each of the questions given below:
Input: term 75 made 69 by 19 strong 31 from order 49 53

Q16. In which step the elements 'strong from order' found in the same order?
(a) Step I (b) Step II (c) Step III (d) Step VI (e)None of these

Q17. In step IV, which of the following word/number would be at 3rd position to the left of 4th from the right end?
(a) Order (b) 53 (c) made (d) term (e) None of these

Q18. What is the difference of numbers which is obtained by third from left end in step III and the number which is obtained in extreme right in Step I?
(a) 561 (b) 559 (c) 560 (d) 562 (e) 557

Q19. Which of the following would be the step II after arrangement?
(a) 750 term made 69 strong 31 from order 49 53 191 by (b) term 750 made 69 strong 31 from order 49 53 by 191
(c) term 750 made strong 69 31 from order 49 53 191 by (d) term 750 made 69 strong 31 from order 49 53 191 by
(e) None of these

Q20. In step IV, 'strong ' is related to 'term' and '53' is related to 'by'. In the same way '191' is related to?
(a) 692 (b) made (c) from (d) 313 (e) None of these

Directions(21-25): Read the following information and answer the questions that follow:

Seven teachers A, B, C, D, E, F and G are teaching seven subjects History, Geography, Physics, Chemistry, Maths, Biology and English from Monday to Friday. Each teacher teaches a different subject and not more than two subjects are taught on any one of the days. Chemistry is taught by B on Tuesday. D teaches on Friday but neither Geography nor Physics. F teaches History but neither on Thursday nor on Friday. A teaches English on the day on which History is taught. C teaches Maths on Monday. Geography and Chemistry are taught on the same day. G teaches on Thursday.

Q21. English is taught on which day?
(a) Wednesday (b) Monday (c) Tuesday (d) Data inadequate (e) None of these

Q22. Which of the following subjects is taught by 'G'?
(a) Biology (b) Geography (c) Physics (d) Chemistry (e) None of these

Q23. Geography is taught on which day?
(a) Monday (b) Tuesday (c) Wednesday (d) Thursday (e) None of these

Q24. Which subject is taught on Friday?
(a) Physics (b) History (c) Geography (d) Biology (e) None of these

Q25. Which of the following pairs of persons teaches on Tuesday?
(a) B and D (b) A and B (c) B and F (d) B and E (e) None of these

Directions (26-28): Study the following information carefully and answer the given questions:

P,Q,R,S,T,U,V,W,X and Y are ten members of the family. P is married to Y. Q is daughter of X. Y and X are brothers. T is sister of Q. U is mother in law of P. X is the son of V. R is the mother of T. S is the son of R. W is the mother in law of Y.

Q26.How is P related to W?
(a) Uncle (b)Aunt (c) Father (d) Mother (e) Daughter

Q27.How many female members are there in the family?
(a) Six (b) Five (c) Three (d) Two (e) Seven

Q28.How is U related to Q?
(a) Grandfather (b) Sister (c) Grandmother (d) Mother(e) Daughter

Direction (29-30): Study the following information carefully and answer the given questions:

Shobha goes 5 km west from point P and then she take right turn and walk 4km . Again she take right turn and walk 10 km and reach point Q. From Q she take left turn and walk 3km. Again she take left turn and walk 4km and reach point R. From R she walk 7km south and reach point S.

Q29. What is distance between P and S?
(a) 1m (b) 2km (c) 3km (d) 1km (e) None of these

Q30. Point P is in which direction with respect to point R?
(a) South-West (b) North-west (c) West (d)Can not determine (e) None of these

Directions (31–35): In each question below are given some statements followed by two conclusions numbered I and II.

You have to take the given statements to be true even if they seem to be at variance with commonly known facts. Read all the conclusions and then decide which of the given conclusions logically follows from the given statements, disregarding commonly known facts. Give answer

(a) If only conclusion I follows. (b) If only conclusion II follows. (c) If either conclusion I or II follows.
(d) If neither conclusion I nor II follows. (e) If both conclusions I and II follow.

Q31. Statements:
Some light is green. No green is tree. Some tree is pen.
Conclusions:
I. Some light is not tree. II. All tree being light is possibility.

Q32.Statements:
All mouse is laptop. Some laptop is sony.
No sony is xiomi.
Conclusions:
I. Some mouse is sony. II. Some mouse is not xiomi.

Q33.Statements:
Some rural is gramin. All gramin is bank. No gramin is gomti.
Conclusions:
I. Some rural is not gomti. II. No bank is gomti.

Q34.Statements:
Some kashi is baroda. All kashi is prathma. No baroda is aryavart.
Conclusions:
I. All aryavart being prathma is possibility. II. All kashi being prathma is possibility.

Q35.Statements:
Some jeans is shirt. Some shirt is red. All red is light.
Conclusions:
I. Some jeans are red. II. All light being red is a possibility.

Directions (36-40): Study the information and answer the following questions:
In a certain code language
"house are expected thinks" is coded as " 5JG 7DV 2QZ 4RS"
"criticism helps and policy" is coded as " 5BK 2MZ 4OS 8RX "
"opposition leader said about" is coded as " 4TZ 3HH 5DO 9NL "

Q36. What is the code for 'government' in the given code language?
(a) 7MT (b) 9NT (c) 9JT (d) 9MT (e)None of these

Q37. What is the code for 'speaks' in the given code language?
(a) 15JH (b) 5KH (c) 5JI (d) 5PH (e)None of these

Q38. What is the code for 'chair' in the given code language?
(a) 4HX (b) 13HX (c) 3IX (d) 3HD (e)None of these

Q39.What is the code for 'argument' in the given code language?
(a) 7NZ (b) 17MZ (c) 7MZ (d) 7MO (e)None of these

Q40. What is the code for 'immediately' in the given code language?
(a) 9KR (b) 10KR (c) 10LR (d) 11KR (e)None of these

KEY

1-C 2-E 3-A 4-D 5-B 6-A 7-C 8-B 9-D 10-E 11-A 12-C 13-A 14-B 15-D 16-C 17-A 18-B 19-D 20-D 21-A 22-C 23-B 24-D 25-D 26-E 27-A 28-C 29-D 30-A 31-E 32-D 33-A 34-A 35-B 36-D 37-E 38-A 39-C 40-B

కార్పొరేటుకు దీటుగా..

ఫలితాల సాధనకు కృషి

- 'కస్తూర్బా'లో వినూత్న ప్రణాళిక
- పదో తరగతి విద్యార్థినులకు ప్రత్యేక తరగతులు
- ప్రతి విద్యాలయం నుంచి ఇద్దరి ఎంపిక
- జిల్లాలో తొలిసారి అమలు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు



శిక్షణా తరగతులను ప్రారంభించి ప్రసంగిస్తున్న ట్రైనీ కలెక్టర్ క్రాంతిరెడ్డి(ఫైల్)



అవగాహన కల్పిస్తున్న సెక్టోరియల్ అధికారిణి సలోమి కరుణ


శిక్షణకు ఎంపికైన 26 మంది విద్యార్థులు వీరే

నిర్మల్ కల్చరల్:

జిల్లాలోని 13 కస్తూర్బా విద్యాలయాల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థిలోంచి ఇద్దరు చొప్పున 'సూపర్ 26 బ్యాచ్'ను ఎంపిక చేశారు. జిల్లాకు చెందిన సెక్టోరియల్ అధికారి సలోమి కరుణ నూతన ఆలోచనతో ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించి ప్రతి పాఠశాల నుంచి ఇద్దరిని ఎంపిక చేశారు. మొత్తం 26 మంది విద్యార్థులకు మార్చి 5 వరకు 60 రోజుల పాటు ప్రత్యేక తరగతులు కొనసాగుతాయి. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు అన్ని సబ్జెక్టులపై పూర్తి అవగాహన సంపాదించుకుంటే రానున్న పోటీ పరీక్షలను సులభంగా ఎదుర్కోవడంతో పాటు మంచి మార్కులు సాధించే అవకాశం ఉంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఏ జిల్లా విద్యాశాఖ అధికారులు ఇటువంటి విధానాన్ని అమలు పర్చలేదు.

ప్రారంభమైన శిక్షణ తరగతులు..

జిల్లా కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయంలో గత నెల 28న ప్రత్యేక తరగతులను ప్రారంభించారు. ఒక్కోరోజు ఒక్కో సబ్జెక్టుపై నిష్ణాతులైన ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తున్నారు. ఒక సబ్జెక్టులో బోధించిన అంశంపై విద్యార్థులతో చర్చించి, సందేహాలను నివృత్తి చేయించి ఆ సబెక్టుపై పరీక్షలను నిర్వహిస్తున్నారు. పుస్తకాలతో కుస్తీ పట్టనీయకుండా విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా యోగా, వ్యాయామం, మెడిటేషన్ చేయించి వారిలో ఆత్మవిశ్వాసం నింపుతున్నారు. వ్యక్తిత్వ వికాస తరగతులు, అనారోగ్యానికి గురికాకుండా ఉండేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నారు.

పోషకులు, ఉపాధ్యాయుల హర్షం...

కేజీబీవీ పాఠశాలల్లో ఉత్తమ విద్యార్థులుగా ఎదిగేందుకు అవలంబించిన నూతన శిక్షణ తరగతులతో ఎంపికైన విద్యార్థులు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ శిక్షణతో విద్యార్థుల్లో ప్రతిభా పాఠవాలు మెరుగుపడి ఉత్తమ విద్యార్థులుగా తయారైన మెరుగైన ఫలితాలు సాధిస్తారని ఇటు పాఠశాల ఉపాధ్యాయులు అటు విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



అదృష్టంగా భావిస్తున్నాం...

విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ఈ శిక్షణలో అవకాశం రావడం అదృష్టంగా ఉంది. ప్రణాళికాబద్ధంగా చదువుకుని పదోతరగతి ఫలితాల్లో 10/10 మార్కులు సాధిస్తా.

- ఎం.స్వాతి, నిర్మల్ కేజీబీవీ



అనుకున్న లక్ష్యాలను సాధిస్తాం...

పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించేందుకు సూపర్ 26 బ్యాచ్ దోహదం చేస్తుంది. తొటి విద్యార్థులతో ఆరోగ్యకరమైన పోటీ ఉంటుంది. లక్ష్యం నెరవేర్చుకునేందుకు నాకు ఇదో మంచి అవకాశంగా భావిస్తున్నా.

-ఎ.రాజేశ్వరి, లోకేశ్వరం

విద్యార్థులకు ఎంతో దోహదం చేస్తుంది...

విద్యార్థులు నిర్దేశించుకున్న దీర్ఘకాలిక లక్ష్యాలకు 60 రోజులు శిక్షణ ఎంతో దోహదం చేస్తుంది. ఈ పోటీ వాతావరణంతో విద్యార్థులు ఎదుర్కోబోయే పరీక్షలకు మెట్టుగా ఉంటుంది. కేజీబీవీ పాఠశాల విద్యార్థులపై మంచి అభిప్రాయం ఉంది. విద్యార్థులకు ఇప్పటికే పరీక్షల విధానం, అధిక మార్కులు సాధనకు సన్నద్ధం చేశాం. మంచి మార్కులు తీసుకువస్తారని ఆశిస్తున్నాం.

- రాంపెల్లి నవిత, కేజీబీవీ లక్ష్మణచాంద ఎస్‌వో



ఉపాధ్యాయులు సహకారం మర్చిపోం...

విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న సహకారాన్ని ఎన్నటికీ మర్చిపోం. మమ్మల్ని ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కూడా కష్ట పడుతున్నారు. ఇలాంటి ఉపాధ్యాయులు దొరకడం చాలా సంతోషం?

-హెచ్.లావణ్య, దిలావర్‌పూర్ కేజీబీవీ





పాఠశాలలకు మంచి పేరును తీసుకువస్తాం

ప్రభుత్వ పాఠశాలలో 100శాతం ఫలితాలతోపాటు 10/10 జీపీఏను సాధించేందుకు కృషి చేస్తాం. పాఠశాలలో ఇప్పటి వరకు మేము నేర్చుకున్న సబ్జెక్టుల్లో అన్ని అంశాలపై పూర్తి అవగాహన ఉంది. ఇదివరకు పాఠశాల స్థాయిలోనే మాకు పోటీ ఉండేది. ఇప్పుడు అన్ని పాఠశాలల విద్యార్థులతో పోటీ పడుతున్నాం. మంచి మార్కులతోపాటు పాఠశాలకు, ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకువస్తాం.

- ఎస్.రమ్య, కేజీబీవీ లక్ష్మణచాంద



ప్రతీ సంవత్సరం కొనసాగిస్తాం...

కేజీబీవీల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించేందుకు ఈ సంవత్సరం ఏర్పాటు చేసిన టార్గెట్ 26 శిక్షణా తరగతులను ప్రతీ సంవత్సరం శిక్షణ తరగతులను కొనసాగిస్తాం. నూతన విధానంతో విద్యార్థుల్లో మంచి పోటీ ఏర్పడుతుంది. దీంతో ప్రభుత్వ పాఠశాలలు సైతం కార్పొరేట్ తరహాలో మార్కులు సాధించే అవకాశం ఉంటుందన్న దృక్పథంతో నూతన విధానాన్ని అమలు పరిచాం.

-సలోమి కరుణ, సెక్టోరియల్ అధికారి, నిర్మల్



స్తూపాల వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



నైవేద్యం తయారు చేస్తున్న భక్తులు

పోటెత్తిన పెన్‌గంగ



నైవేద్యం సమర్పించ డానికి వెళ్తున్న మహిళలు

- ఘనంగా జాతర ప్రారంభం
- గంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు

జైనథ్ :

మండలంలోని డొల్లార సమీపంలో గల అంతర్రాష్ట్ర పెన్‌గంగా జాతర బుధవారం ప్రారంభమైంది. జాతర సందర్భంగా సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు గంగానదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ జాతర ఐదు రోజుల పాటు కొనసాగుతుందని భక్తులు తెలిపారు. పూర్వకాలంలో పూర్ణానంద మహరాజ్ శిష్యులైన రామానంద మహరాజ్, మాధవ్‌రావ్ మహరాజ్ ఆధ్వర్యంలో ఈ జాతర ప్రారంభించినట్లు పూర్వీకులు తెలిపారు. పెన్‌గంగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా నెయ్యితో తీపి వంటకాలు చేసి మహా అన్నదాన కార్యక్రమం చేసే క్రమంలో నెయ్యి సరిపోలేదని, ఈ ఇద్దరు మహరాజులు పెన్‌గంగానదికి వెళ్లి అక్కడి నుంచి పవిత్ర జలాలు తీసుకొచ్చినట్లు స్థల పురాణం. పవిత్ర జలాలను తమ తపో శక్తితో నెయ్యిగా మార్చారని అప్పటి నుంచి క్రమంగా పెన్‌గంగా నది తీరంలో ఈ జాతర మొదలైనట్లు పెద్దలు చెబుతారు. కాగా.. ఇద్దరు మహరాజుల పాదుకలను పాఠన్‌బోరి నుంచి పెన్‌గంగానది వరకు రథంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ పెన్‌గంగా జాతరకు మహారాష్ట్రతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని భక్తులు పాల్గొని పుణ్యస్నానాలు ఆచరించి నైవేద్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



మహరాజుల చిత్రపటాల వద్ద పూజలు నిర్వహిస్తున్న భక్తులు



రథానికి పూజలు చేస్తున్న భక్తులు



జాతరలో వెలిసిన దుకాణాలు

World Economic Forum invites KTR

- Industries Minister KT Rama Rao has been invited by the World Economic Forum (WEF) to take part in its annual meeting. The meeting is expected to see about 2,000 members participating from across the world. They include researchers working to usher in fourth industrial revolution, policy makers and businessmen. The event will also be attended by science and technology, innovation, electronics and communications and IT Ministers. The forum has asked Rao to speak on the efforts being made to make Hyderabad a startup capital, implementation of water and broadband grid under the Mission Bhagiratha.

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత

The new director of SFIO is ?

Current Affairs

Raghunath Pavan Kumar
Kautilya careers,
Hyderabad



1) In which state, the 171st Araadhanai Music Festival (AMF) has started?
a. Tamilnadu b. Karnataka
c. Kerala d. Andhra Pradesh

2) The new Foreign Secretary of India is..?
a. Priya Purushottam
b. Vijay Keshav Gokhale
c. Anjana Chaturvedi
d. Manohar Mehta

3) Shiv Kapur has won the Royal Cup at Pattaya recently. He is a … ?
a. Badminton player b. Cricketer
c. Golfer d. Squash player

4) Which state has become second state in the North East after Sikkim to achieve the status as Open Defecation Free (ODF) state?
a. Andhra Pradesh b. Nagaland
c. Tripura d. Arunachal Pradesh

5) The mini-ministerial meeting of WTO members from both rich and developing nations will be hosted by which country in February 2018 to revitalize the multi-lateral trade body?
a. India b. Australia
c. Norway d. Bhutan

6) Name the country that has launched the world's largest human genome research project ?
a. Japan b. China
c. Bhutan d. India

7) Uttar Pradesh will be the theme state for which edition of Surajkund International Crafts fair?
a. 30th b. 31st c. 32nd d. 34th

8) Jitu Rai , won gold in men's senior 50m pistol event at which edition of National Shooting Championships Competition (NSCC-2017)?
a. 59th b. 60th c. 63rd d. 61st

9) Which country has officially confirmed withdrawal from United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO) after USA recently?
a. Israel b. Iran
c. Italy d. India

10) The new President of the Indian Council of Cultural Relations (ICCR) is ….?
a. Vijay kumar
b. Vinay Sahasrabuddhe
c. Vinod Kaparti
d. Varun Kambhapati

11) Which anniversary of First Flag Hoisting Day has celebrated in Andaman and Nicobar Islands on December 30, 2017?
a. 70th b. 71st c. 74th d. 78th

12) Among the following, who has been named as the Globe Soccer's Best Player for the year 2017?
a. Lionel Messi b. Franck Ribéry
c. Micheal missey d. Christiano Ronaldo

13) Viswanathan Anand, Indian chess Grand Master , has won ……. in the 2017 World Blitz Chess Championship at Riyadh, Saudi Arabia recently?
a. Bronze b. Silver



c. Gold d. None

14) Which session of the Indian History Congress (IHC) has started at the Jadavpur University campus in Kolkata, recently?
a.77th b.78th c.79th d.80th

15) India's first bitcoin trading app for transacting in virtual currencies will be launched by……?
a. Mercury exchange
b. Jupiter exchange
c. Pluto exchange
d. Neptune exchange

16) As per latest report by CARE Ratings, India's rank on a list of countries with highest Non-performing Assets (NPA) levels is ………..?
a. 2nd b. 3rd c. 4th d. 5th

17) In which state recently, The 25th edition of National Children Science Congress (NCSC-2017) has started ?
a. Gujarath b. Kerala
c. Karnataka d. Sikkim

18) Name the newly appointed joint secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
a. Sudhesh jadhav
b. Sumita Misra
c. Amith pardhiv
d. Ankush goel

19) The new director of Serious Fraud Investigation Office (SFIO) is …..?
a. Neeraj chary
b. Sudhesh garg
c. Amardeep Singh Bhatia
d. Naresh shukla

20) Which Bollywood Actress has been named PETA's Person of the Year 2017 ?
a. Deepika padukone
b. Kareena Kapoor
c. Kajal Agarwal
d. Anushka Sharma

21) Who has won women's 25m pistol gold at the 61st National Shooting Championship (NSCC-2017)?
a. Anisa Sayyed
b. Amisha pardhu
c. Ananya Sharma
d. Ankita arora

22) Which veteran singer among the following, has been selected for the prestigious 2017 Harivarasanam award, instituted by the Kerala government?
a. Janaki b. Chitra
c. Susheela d. Shreya Ghoshal

Lok Sabha passes triple talaq bill

- Lok Sabha Passed the triple talaq Bill on 28th December. The Muslim Women (Protection of Rights on Marriage) Bill, 2017, which prohibits divorce by pronouncing instant talaq, or talaq-e-biddat, was passed. The bill allows the victim to approach a magistrate to seek "subsistence allowance" for herself and minor children. All kinds of instant triple talaq - spoken, in writing or by electronic means, such email, text message or WhatsApp - would be illegal and void.



23) The new Director General of Narcotics Control Bureau (NCB) is ………….?
a. Mandeep shukla b. Ajay verma
c. Abhay d. Abhuday

24) According to the report " 2018 World Economic League Table", which country will overtake the United Kingdom and France in 2018 to become the world's fifth-largest economy in terms of the United States dollar.?
a. China b. Japan
c. Myanmar d. India

25) Which Smart phone manufacturer has recently launched its 'Bill Payments' on its flagship payments service , in partnership with Axis Bank. ?
a. Samsung b. Micromax
c. Redmi d. None

26) The well-known Indian author, an inspirational speaker and storyteller, has been felicitated by the Writers and Publishers of Sri Lanka in Colombo for his contribution to children's literature. Name him/her?
a. Parthasarathy
b. Ramendra Kumar
c. Rajendra kumar
d. Raghunatha chary

27) President Ram Nath Kovind has formally inaugurated the 100th annual conference of Indian Economic Association (IEA) at Acharya Nagarjuna University (ANU).In which state the university is?
a. Andhra Pradesh
b. Tamilnadu
c. Telengana
d. Karnataka

28) The 2018 ASEAN-India Pravasi Bharatiya Divas was celebrated in … ?
a. Paris b. Singapore
c. London d. Hongkong

29) In which country, The world's tallest and longest glass floor bridge has been opened?
a. Japan b. Bangladesh
c. China d. India

30) India's first runway on 'Sea Bridge' will come up in which state/UT?
a. Puducherry
b. Andaman and nicobar
c. Delhi
d. Lakshadweep

ANSWERS

1-a	2-b	3-c	4-d	5-a	6-b
7-c	8-d	9-a	10-b	11-c	12-d
13-a	14-b	15-c	16-d	17-a	18-b
19-c	20-d	21-a	22-b	23-c	24-d
25-a	26-b	27-a	28-b	29-c	30-d

సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకోవాలి



సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీసీ సంక్షేమ అధికారి, తదితరులు



హాజరైన విద్యార్థినులు

జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.ఆశన్న

ఎదులాపురం : సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.ఆశన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఐద్వా, జీఎస్‌సీసీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన సావిత్రిబాయి 187వ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మహిళలకు చదువు అవసరమని తాను కష్టాలు పడుతూ చదువు చెప్పిన మొదటి మహిళ సావిత్రిబాయి అని గుర్తుచేశారు. అంతకుముందు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ఏవో భాగ్యలక్ష్మి, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ ఖత్రి, సీపీఎం జిల్లా కార్యదర్శి బండి దత్తాత్రి, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు జమున, కార్యదర్శి మయూరి ఖాన్, గర్ల్స్ కన్వీనర్ జయశ్రీ, సుప్రియ, ఐద్వా, జిల్లా ఉపాధ్యక్షురాలు అనురాధ, టీపీవీఎస్ కార్యదర్శి కిష్టు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో....

ఎదులాపురం : జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో సావిత్రిబాయి పూలే 187వ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లక్ష్మి సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రను చదివి విద్యార్థులకు వినిపించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ప్రభు, జ్యోతి, కనక దుర్గ, స్వేరోస్ జిల్లా అధ్యక్షుడు ఊషన్న, సిబ్బంది తిర్మల, కమల, గోదావరి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

బాలికా విద్యను ప్రోత్సహించాలి

జైనథ్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలికా విద్యను ప్రోత్సహించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా బాలిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయసారథి, మండల అధ్యక్ష కార్యదర్శులు శివన్న, అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా దేశానికే ఆదర్శం



మాట్లాడుతున్న రైతు విభాగం నాయకుడు గోవర్ధన్‌రెడ్డి

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : రైతులకు 24 గంటల విద్యుత్తు సరఫరా దేశానికే ఆదర్శమని టీఆర్‌ఎస్ రైతు విభాగం నాయకుడు బాలురి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పాలశీతలీకరణ కేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ప్రభుత్వాల హయాంలో విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. వర్షాధార పంటలనే నమ్ముకొని సాగు చేశారన్నారు. 10 వేల మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి చేసుకొని పవర్ హౌస్‌గా రాష్ట్రం మారబోతుందన్నారు. రైతులు ఆటోస్టార్టర్లను తొలగించి విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. సమావేశంలో టీఆర్‌ఎస్ పార్టీ నాయకులు మంచికట్ల ఆశమ్మ, ఇజ్జగిరి నారాయణ, మేకల అశోక్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, అశోక్‌స్వామి, కౌన్సిలర్ అందె శ్రీదేవి, ఆదిలాబాద్ మండల వైస్ ఎంపీపీ గంగారెడ్డి, టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

డప్పు, చెప్పు కళాకారులకు పింఛన్ ఇవ్వాలి

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : డప్పు, చెప్పు కళాకారులకు ప్రతి నెలా రూ.2 వేల పింఛన్ ఇవ్వాలని టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కడదారపు ప్రవీణ్ కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాటం చేపడుతున్న కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆరోపించారు.బీజేపీ అధికారంలోకి రాగానే పార్లమెంట్‌లో బిల్లు పాస్ చేసి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి మోతే బారిక్‌రావు, బండారి అశోక్, మారంపెల్లి శంకర్, మోరె నర్సింగ్, మావురపు రవి, అగ్గుమల్ల గంగన్న, నిరంజన్, మహిపాల్, చిన్నయ్య, ద్రోచన, సాత్విక, శివకుమార్, లస్మన్న, పొచ్చన్న, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ



ప్లేట్లు పంపిణీ చేస్తున్న బచ్చు గజానన్, బచ్చు రాకేశ్

తెలంగాణచౌక్: జిల్లా కేంద్రంలోని బచ్చు మాధవ వైద్యశాల యాజమాన్యం బుధవారం బ్రాహ్మణవాడలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. బచ్చు మాధవరావు జ్ఞాపకార్థం ఆయన కుమారులైన బచ్చు గజానన్, బచ్చు రాకేశ్ 150 ప్లేట్లు పంపిణీ చేశారు.

బహిరంగ సభను విజయవంతం చేయండి

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : రజకులను ఎస్సీ జాబితాలో చేర్పించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చిక్కాల దత్తు కోరారు. జిల్లా కేంద్రంలోని రజక సంఘ భవనంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. పేదరికంలో ఉన్న రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయతో పాటు రాష్ట్ర మంత్రి జోగురామన్న హాజరు కానున్నట్లు తెలిపారు. 7న ఉదయం రజక సంఘం భవనం నుంచి వాహనాలు బయలుదేరుతాయని తెలిపారు. సమావేశంలో నవనందుల నర్సయ్య, నర్సింలు, బండి గంగాధర్, అశోక్, పొచ్చన్న, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలను అందించాలి



రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

జైనథ్ : రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌వో రాజీవ్‌రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా స్థాయి సమావేశాన్ని బుధవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు పరుస్తున్న ఆరోగ్య సంక్షేమ పథకాలు అమలయ్యేలా చూడాలన్నారు. ముఖ్యంగా కేసీఆర్ కిట్, అమ్మఒడి లాంటి పథకాలపై గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. హెచ్ఐవీ, కుష్టువ్యాధి ఇతర వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రజలను పారిశుధ్యంపై అప్రమత్తం చేయాలన్నారు. ఇక నుంచి బయోమెట్రిక్ ద్వారా వేతనాలను అందిస్తామన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సాధన, మండల వైద్యాధికారి చైతన్య స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు

తెలంగాణచౌక్ : తెలంగాణ కార్మిక సంక్షేమ మండలి కింద వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలను అందించనున్నట్లు లేబర్ అసిస్టెంట్ కమిషనర్ జగదీశ్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దుకాణాలు, వాణిజ్య సంస్థలు, కర్మాగారాలు, మోటారు రవాణా సంస్థలు, సహకార సంస్థలు, ధార్మిక, ఇతర ట్రస్టులలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి, ఐటీఐ పూర్తి చేసిన విద్యార్థులకు రూ.1000, పాలిటెక్నిక్ చేసిన వారికి రూ.1500, ఇంజినీరింగ్, మెడిసిన్, లా, బీఎస్సీ, అగ్రికల్చర్, వెటర్నరీ, నర్సింగ్, హార్టికల్చర్, బీసీఏ, ఎంసీఏ, బీ ఫార్మసీ, ఎంఫార్మసీ, బీబీఏ, ఎంబీఏ, డిప్లొమా ఇన్ మెడికల్ లేబోరేటరీ టెక్నీషియన్, పీజీ డిప్లొమా ఇన్ మెడికల్ లేబరేటరీ పూర్తి చేసిన విద్యార్థులకు రూ.2వేల చొప్పున ఉపకార వేతనాలు అందించనున్నట్లు తెలిపారు. 2016-17 విద్యా సంవత్సరంలో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఫిబ్రవరి 15 తేదీలోగా దరఖాస్తులు పూర్తిచేసి కార్మిక శాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు.

కన్నుల పండువగా అయ్యప్ప పడిపూజ



అయ్యప్ప స్వామికి అభిషేకం చేస్తున్న డాక్టర్ రవికిరణ్, కుటుంబ సభ్యులు

ఎదులాపురం : ఆదిలాబాద్ మండలం బెల్లూరి అయ్యప్ప ఆలయంలో మంగళవారం రాత్రి అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ప్రముఖ హోమియో వైద్యుడు, సినీ నిర్మాత డాక్టర్ రవికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజలో ఆదిలాబాద్ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లోని అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు. దామోదర గురుస్వామి పర్యవేక్షణలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజ కన్నుల పండువగా రవికిరణ్ కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప్ప స్వామికి పూజలు నిర్వహించారు. మాలధారుల భజనలు, పాటలు ఆకట్టుకున్నాయి. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ గాయకులు కృష్ణ చైతన్య, నిహాల్, రాజ్‌కుమార్ తదితరులు హాజరై భక్తిగానాలతో అలరించారు. పూజల్లో సాయివైకుంఠ ట్రస్టు జనరల్ సెక్రెటరీ రఘువీర్ యాదవ్, మేనేజర్ రవికిరణ్, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

7న ఉచిత వైద్య శిబిరం



మాట్లాడుతున్న పడిగెల మధుకర్

ఆదిలాబాద్ టౌన్ : ఆర్యవైశ్య విశ్రాంత ఉద్యోగుల అభివృద్ధి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 7న ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పడిగెల మధుకర్ తెలిపారు. జిల్లా కేంద్రంలో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మందిరంలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రముఖ వైద్యులతో శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. మధుమేహం, గర్భసంచి క్యాన్సర్ నిర్ధారిత పరీక్ష, హిమోగ్లోబిన్ పరీక్షలను ఉచితంగా నిర్వహిస్తారని పేర్కొన్నారు. 4,5,6 తేదీల్లో పట్టణంలోని అశోక్‌రోడ్డులో ఉన్న శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఆర్యవైశ్య విశ్రాంత ఉద్యోగుల అభివృద్ధి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి సురేశ్ కొమ్మువార్, ఉపాధ్యక్షుడు బీరెల్లి విలాస్, సంయుక్త కార్యదర్శి గందె హన్మాండ్లు, కార్యవర్గసభ్యులు ప్రమోద్ కొమ్మువార్, లింగయ్య తాతేవార్ తదితరులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 3వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఏసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
లక్ష్మి - కోస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

రేపటి నుండి
సూపర్- బాలాపూర్
కళ్యాణి మూవీ మ్యాక్స్ - బోయిన్‌పల్లి
విమల్- బాలానగర్
శ్రీదేవి- చిలకలగూడ
అంబ- మెహదీపట్నం

పూలే ఆదర్శంతో ముందుకు వెళ్లాలి

సంయుక్త కలెక్టర్ కృష్ణారెడ్డి



పూలే దంపతుల విగ్రహాల వద్ద నివాళులు అర్పిస్తున్న అధికారులు

ఎదులాపురం : భారత మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని సంయుక్త కలెక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ కార్యాలయ ఆవరణలో ఉన్న సావిత్రి బాయి పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రి బాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. స్త్రీలను హీనంగా చూసే సమాజంతో ధైర్యంగా పోరాడిందన్నారు. బాల్య వివాహం, సతీ సహగమనం లాంటి వాటికి వ్యతిరేకంగా పోరాడుతూనే మహిళల్లో చైతన్యాన్ని రగిల్చిందన్నారు. భారత దేశంలో మొట్టమొదటి పాఠశాలను పూణేలో 1848లో ప్రారంభించారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జి.అశన్న, దళిత అభివృద్ధి అధికారి కిషన్, బీసీ సంక్షేమ శాఖ ఏవో భాగ్యలక్ష్మి, దళిత అభివృద్ధి పర్యవేక్షకుడు మనోహర్, కార్యాలయ సిబ్బంది బి.విలాస్, ఉద్ధవ్, బాపురావు, కిశోర్, ప్రశాంత్‌కుమార్, మంజుల, పడిగెల కృష్ణ, మాదస్తు కృష్ణ, ఎం.సంతోష్, గంగన్న, అడెల్లు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

సావిత్రిబాయిపూలే 187వ జయంతిని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలోని ఆవరణలో పూలే దంపతుల విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఈర్ల సత్యనారాయణ, పోరెడ్డి పార్థసారధి మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలకు గుర్తింపు వచ్చిందంటే అనాడు సావిత్రిబాయిపూలే చేసిన త్యాగ ఫలితమేనన్నారు. ఎంతో కష్టాలు పడి ఆడ పిల్లలకు చదువు ప్రాముఖ్యతను గుర్తించిందన్నారు. భారదేశంలోని మొదటి ఉపాధ్యాయురాలిగా పని చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల, గురుకుల పాఠశాలలకు సావిత్రిబాయిపూలేగా నామకరణం చేయడం అభినందనీయం అన్నారు. పూలే దంపతుల చరిత్రను ప్రతి ఒక్కరూ చదవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ప్రమోద్‌కుమార్ ఖత్రి, నాయకులు సామల ప్రశాంత్, అన్నదానం జగదీశ్వర్, చిక్కాల దత్తు తదితరులు ఉన్నారు.

భూ నిర్వాసితులను ఆదుకుంటాం

జైనథ్ : కోర్ట–చనాక బ్యారేజీ కాలువ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గిమ్మలో డి 14 కాలువ నిర్మాణ పనులను పరిశీలించారు. కాలువ కింద ఉన్న రైతులకు నష్టపరిహారం రాలేదని వారు పనులను నిలిపి వేయడంతో జేసీ అక్కడికి వెళ్లి రైతులతో మాట్లాడారు. వారం రోజుల్లోగా కాలువ కింద ఉన్న రైతులతో పాటు మరే ఇతర భూములు కోల్పోయిన వారిని సైతం ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.



రైతులతో మాట్లాడుతున్న జేసీ

కోర్ట వద్ద సభా స్థలిని పరిశీలించిన జేసీ...

కోర్ట – చనాక బ్యారేజ్ నిర్మాణ పనులను పరిశీలించేందుకు రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పర్యటన ఖరారు కానున్నందున బుధవారం జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డితో పాటు నాయకులు కలిసి కోర్ట వద్ద బహిరంగ సభా స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే మంత్రి పర్యటన ఖరారు కానున్నందున కోర్ట–చనాక వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల నాయకులు ఎస్.లింగారెడ్డి, తల్లెల చంద్రయ్య, జోగు మహేందర్, సర్పంచులు అడెల్లు, మోహన్ దాస్, తదితరులు ఉన్నారు.

బేలాలో పూలే జయంతి

బేల : మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బుధవారం సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మహిళల అభ్యున్నతి కోసం పని చేసిన సావిత్రి బాయిని మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచి మస్కే తేజ్‌రావు, వైస్‌ఎంపీపీ సంజయ్ నిపుంగే, ఉప సర్పంచి ఇంద్రశేఖర్, వార్డు సభ్యులు యోగేశ్, తునికివార్ వెంకటి, కిషన్, కారోబార్ గజానన్, అతుల్, మాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

రాష్ట్ర అభివృద్ధికి సహకరించండి

కేంద్రమంత్రులకు జోగు రామన్న విజ్ఞప్తి

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : రాష్ట్ర అభివృద్ధికి సహకరించడంతో పాటు జిల్లాలో జంతు, పశు జీవ వైవిధ్య ప్రదర్శన శాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. బుధవారం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో గురుజాడ సమావేశ మందిరంలో మీట్ ది ప్రెస్ నిర్వహించారు. అనంతరవ టీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక ప్రతినిధి వేణుగోపాల చారి, ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్‌తో కలిసి కేంద్ర సంస్కృతిక, అటవీ, పర్యావరణ శాఖ సహాయ మంత్రి మహేశ్ శర్మను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్రంతో పాటు ఆదిలాబాద్ నియోజక వర్గంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి జోగురామన్న మాట్లాడుతూ జంతు, పశు జీవ వైవిధ్యశాల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి రూ.185 కోట్లతో ప్రతిపాదన అందజేశామన్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం వాటా రూ.125కోట్లు త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరినట్లు పేర్కొన్నారు. మిగిలిన వాటాను రాష్ట్ర ప్రభుత్వం అంకుశ్ స్వచ్ఛంద సంస్థ రూ. 20కోట్లను ఇచ్చే నిధులతో ప్రాజెక్టు పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. కరీంనగర్ హెడ్‌క్వార్టర్స్‌లో క్యాటగిరీ వన్ విభాగంలో సైన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి ఫిబ్రవరి 6న హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ అంశాలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అనంతరం సామాజిక న్యాయశాఖ మంత్రి థావర్ చంద్ గెహ్లాట్‌తో బీసీ వర్గాల సమస్యలు, స్కాలర్ షిప్‌లపై చర్చించినట్లు పేర్కొన్నారు. కొత్తగా 15బీసీ హాస్టళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు గతంలోనే కేంద్రానికి పంపామని, అందుకు సంబంధించిన నిధులు, అనుమతులు త్వరగా విడుదల చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం నుంచి పోస్టుమెట్రిక్, ప్రీ మెట్రిక్ స్కాలర్ షిప్‌లను త్వరలో కేటాయించాలని మంత్రికి విజ్ఞప్తి చేశామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 113బీసీ కులాలు ఉన్నాయని ఇందులో కేవలం 85 కులాలను మాత్రమే ఓబీసీ కులాలుగా గుర్తించబడ్డాయని పేర్కొన్నారు. మిగిలిన కులాలను ఓబీసీలుగా గుర్తించక పోవడంతో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి అన్యాయం జరుగుతుందనే విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. అంశంపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలోనే ఓబీసీ కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కమిషన్ ఏర్పాటుతో ఓబీసీ సమస్య పరిష్కారం అవుతుందని మంత్రి హామీ ఇచ్చారన్నారు.

రాయల్‌కోరి ఆలయంలో ప్రత్యేక పూజలు


ఎడ్ల బండ్ల పై వెళ్తున్న భక్తులు

బజార్‌హత్నూర్ : మండలంలోని గిరిజాయి గ్రామంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో ఉన్న రాయల్‌కోరి (జంగుబాయిదేవత) ఆలయంలో బుధవారం మండల ప్రజలతో పాటు చుట్టు పక్క మండలాలోని భక్తులు తరలివెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాలను సమర్పించి సల్లగా చూడు అని అమ్మవారికి మొక్కుకున్నారు. ఇందులో భాగంగా బోథ్ మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలోని గిరిజనులు కుటుంబ సమేతంగా కాలినడకన, ఎండ్ల బండ్లపై బజార్‌హత్నూర్ మీదుగా గిరిజాయి గ్రామానికి చేరుకొని అక్కడ ఆలయ పరిసరప్రాంతాల్లో గుడారాలను ఏర్పాటు చేసుకొని అమ్మవారి ఆలయంలో పూజలు చేపట్టి అమ్మవారి ఆశీస్సులు పొందారు.

సేంద్రియ సాగుకు ప్రోత్సాహం

ఆదిలాబాద్ / నమస్తే తెలంగాణ ప్రతినిధి : రసాయనిక ఎరువులు, పురుగు మందులతో భూములు ఏటా సారాన్ని కోల్పోతున్నాయి. వీటి వాడకంతో పర్యావరణానికి ముప్పు ఏర్పడడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతోంది. అధిక దిగుబడులు వస్తాయనే ఆశతో రైతులు యథేచ్ఛగా రసాయన ఎరువులు, పురుగు మందులను వాడుతున్నారు. నేల,భౌతిక లక్షణాలు, స్వభావం కోల్పోవడంతో పాటు భూమిలో సహజంగా ఉండాల్సిన మొత్తదనం తగ్గిపోతుంది. దీంతో సారవంతమైన నేలలు సౌడుగా మారుతున్నాయి. భూమిలో నివసించే సూక్ష్మ జీవులు, వానపాములు నశించడమే కాకుండా ఎరువులతో పండించిన రసాయన పదార్థాలు వాడడంతో ప్రజలకు ప్రాణాంతకమైన వ్యాధులు వస్తున్నాయి. వ్యవసాయ ఉత్పుత్తుల్లో రసాయన అవశేషాలు, ఉండడంతో దేశీయ ఉత్పత్తులు, అంతర్జాతీయ మార్కెట్‌లో తిరస్కరణకు గురవుతున్నాయి. భూములను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ వ్యవసాయానికి చర్యలు తీసుకుంటున్నాయి. ఇందులో భాగంగా సంయుక్తంగా పరంపరాగత్ కృషి వికాస యోజన (పీకేవైవీ) పథకంలో భాగంగా సాగును ప్రోత్సహిస్తున్నాయి. ఈ పథకం అమలులో కేంద్రం 60 శాతం నిధులను కేటాయిస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటాను భరిస్తుంది. ఈ యాసంగి నుంచి సేంద్రీయ వ్యవసాయాన్ని అమలు చేసేందుకు వ్యవసాయాధికారులు ఇప్పటికే మండలానికి ఒక గ్రామాన్ని ఎంపిక చేశారు. సేంద్రియ సాగు కోసం ఒక్కో క్లస్టర్‌కు రూ.14.95 లక్షలను మూడు విడతల్లో అందజేయనున్నారు.

మూడేళ్ల ప్రణాళికలు

పీకేవైవీ పథకం కింద ఎంపిక చేసిన క్లస్టర్లలో మూడేళ్లపాటు సేంద్రియ సాగును అమలు చేసేందుకు అధికారులు ప్రణాళికలు తయారు చేశారు.ఈ పథకం కింద 50 ఎకరాలకు ఒక క్లస్టర్‌గా పరిగణిస్తారు. మొదటి సంవత్సరం రూ.7,06,740, రెండో విడతలో రూ.4,98,670, మూడో సంవత్సరం రూ.2,89,590 చొప్పున మొత్తం రూ.14.95 లక్షలను ఒక్కో క్లస్టర్‌కు మంజూరు చేస్తారు. వీటితో ఆ క్లస్టర్ పరిధిలోని ప్రతీ రైతుకు రూ.7,500 విలువ చేసే ఉత్పాదకాలను ఉచితంగా అందిస్తారు. సేంద్రియ ఎరువును తయారు చేసేందుకు రూ. 5వేల విలువైన పోర్టబుట్ వర్మి బెడ్స్ సరఫరా చేస్తారు. భూమిలో లభ్యమయ్యే నత్రజని, భాస్వరం, పొటాష్, లాంటివి అభివృద్ధి చేసుకునేందుకు బ్యాక్టీరియాను సైతం అందించనున్నారు. పశువుల పేడ, మూత్రం ద్వారా జీవామృతం, బాజామృతం, పంచగవ్వ లాంటివి తయారు చేసుకునేందుకు 200 లీటర్ల డ్రమ్ములను రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తారు. విత్తనశుద్ధికి గట్లపై చెట్లు పెంచుకునేందుకు కస్టమ్స్ హైరింగ్ సెంటర్‌ల నుంచి వ్యవసాయ పరికరాలు అద్దెకు తెచ్చుకునేందుకు కూడా రైతులకు నిధులు అందజేస్తారు. క్లస్టర్ పరిధిలోని రైతులకు సేంద్రియ వ్యవసాయం జరిగే ప్రాంతాలకు విజ్ఞాన యాత్రలకు తీసుకుపోతారు.

రైతులకు శిక్షణలు

సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఎంపిక చేసిన రైతులకు మూడు విడతల్లో శిక్షణ ఇస్తారు. మొదటి దశలో విత్తనాల సేకరణపై అవగాహన కల్పిస్తారు. నర్సరీల ఏర్పాటు, సుడోమోనాస్‌తో విత్తన శుద్ధి ఏలా చేసుకోవాలో ఈ శిక్షణలో తెలియజేస్తారు. రెండో దశలో ఎరువులు, కంపోస్ట్ తయారు చేసుకునే విధానం, గట్లు, చెట్లు పెంచుకునే దానిపై శిక్షణ ఉంటుంది. మూడో దశలో సేంద్రియ ఎరువులు, జీవన పురుగు మందులైన జీవామృతం, జీబామృతం, పంచగవ్వఎరువలు తయారీ వాడకంపై అవగాహన కల్పిస్తారు.

సేంద్రియ సాగుపై అవగాహన



యథేచ్ఛగా రసాయన ఎరువులు, పురుగు మందులను వాడడంతో భూసారం తగ్గిపోతుంది. జిల్లాలోని రైతులు సేంద్రియ పద్ధతిలో పంటను సాగు చేసేందుకు పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నాం. పీకేవైవీలో భాగంగా క్లస్టర్‌లను ఎంపిక చేశారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా తక్కువ పెట్టుబడుతలో ఎక్కువ దిగుబడులను సాధించవచ్చు.

–ఆశాకుమారి.జిల్లా వ్యవసాయ అధికారి

ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్‌కు బస్సులు

సర్వీస్‌నెం.	సమయం	బస్సుపేరు
7901	4.30 (ఏఎం)	సూపర్‌లగ్జరి
7903	7.00 (ఏఎం)	సూపర్‌లగ్జరి
7935	8.00 (ఏఎం)	సూపర్‌లగ్జరి
7907	9.00 (ఏఎం)	సూపర్‌లగ్జరి
7909	10.00 (ఏఎం)	సూపర్‌లగ్జరి
7911	11.00 (ఏఎం)	సూపర్‌లగ్జరి
7939	12.00 (పీఎం)	సూపర్‌లగ్జరి
7913	01.00 (పీఎం)	సూపర్‌లగ్జరి
7915	02.30 (పీఎం)	సూపర్‌లగ్జరి
7917	05.00 (పీఎం)	సూపర్‌లగ్జరి
7919	09.00 (పీఎం)	సూపర్‌లగ్జరి
7921	11.00 (పీఎం)	సూపర్‌లగ్జరి
7925	11.30 (పీఎం)	సూపర్‌లగ్జరి
7923	12.00 (పీఎం)	సూపర్‌లగ్జరి
7929	12.30 (ఎఎం)	సూపర్‌లగ్జరి
ఆదిలాబాద్ నుంచి ఉట్నూర్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే బస్సుల వివరాలు		
7929	07.30(ఎఎం)	సూపర్‌లగ్జరి
7937	10.15(ఎఎం)	సూపర్‌లగ్జరి
రాజధానికి వెళ్లే ఏసీ బస్సులు ఆదిలాబాద్-హైదరాబాద్		
7943	05.30(ఎఎం)	
7960	03.00(పీఎం)	
7905	11.15(పీఎం)	
గరుడ ఏసీ బస్సు		
1142	05.00(ఏఎం)	
1138	01.30(పీఎం)	
1140	11.45(పీఎం)	
ఆదిలాబాద్ నుంచి గుంటూరుకు వెళ్లే బస్సుల వివరాలు..		
7947	02.00(పీఎం)	సూపర్‌లగ్జరి
7975	03.30(పీఎం)	సూపర్‌లగ్జరి
7951	07.00(పీఎం)	సూపర్‌లగ్జరి
ఆదిలాబాద్ నుంచి వరంగల్ వెళ్లే బస్సు వివరాలు		
7963	12.30(పీఎం)	ఎక్స్‌ప్రెస్ వయా ఉట్నూర్
7965	07.00(పీఎం)	ఎక్స్‌ప్రెస్ వయా నిర్మల్

బంగారం ధరలు

గ్రాములలో	ధర
బంగారం 10 గ్రాములు	రూ.32000
వెండి 10 గ్రాములు	రూ.400

రైళ్ల వేళలు

రైలు పేరు	ఎక్కడి నుంచి ఎక్కడికి	బయల్దేరు సమయం
దీక్షభూమి ఎక్స్‌ప్రెస్	కొల్హాపూర్ టు ధన్‌బాద్	ఉ.2.05
పాట్నా ఎక్స్‌ప్రెస్	పాట్నా టు పూర	ఉ.2.10
ప్యాసింజర్	ఆదిలాబాద్ టు పర్లి	ఉ.4.00
నాందేడ్ స్పెషల్	ఆదిలాబాద్ టు నాందేడ్	ఉ.7.30
నందిగ్రామ్ ఎక్స్‌ప్రెస్	నాగ్‌పూర్ టు ముంబై	మ.1.05
ప్యాసింజర్	ఆదిలాబాద్ టు పూర	మ.3.15
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఆదిలాబాద్ టు తిరుపతి	రా.8.45
పాట్నా ఎక్స్‌ప్రెస్	పూర్ణ టు పాట్నా	రా.10.15
దీక్షభూమి ఎక్స్‌ప్రెస్	ధన్‌బాద్ టు కొల్హాపూర్	ఉ.10.00 (మంగళ)
సంత్రగాంచి ఎక్స్‌ప్రెస్	సంత్రగాంచి టు నాందేడ్	ఉ.2.30 (గురు)
సంత్రగాంచి ఎక్స్‌ప్రెస్	నాందేడ్ టు సంత్రగాంచి	ఉ.5.45 (సోమ)

రేడియోలో నేటి కార్యక్రమాలు

ఉదయం 7.15	అంబటాల సంగతులు
సాయంత్రం 6.25	గిరిపదం
రాత్రి 7.15	కిసాన్‌వాణి
రాత్రి 9.20	పుస్తకంతో
రాత్రి 9.35	మనపురాణం

సినిమాలు

నటరాజ్	సప్తగిరి ఎల్ఎల్‌బి
నటరాజ్ డీలక్స్	సప్తగిరి ఎల్ఎల్‌బి
మహేశ్వరి	మెంటల్ మదిలో..
గణేశ్	ఇంద్రసేన

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. మీ కుటుంబసభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలోజాగ్రత్త అవసరం. మీ శత్రువుల విషయంలో కూడా జాగ్రత్త అవసరం.

వృషభం : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొని డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. మిత్రులతో కలిసి విహారయాత్రకు వెళ్తారు.

మిథునం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి. విజయం మీ స్వంత మవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి, మానసిక ఒత్తిడికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. వ్యాపార లావాదేవీలకు అనుకూలం కాదు.

కర్కాటకం : దూరప్రదేశంనుంచిఒకశుభవార్తవింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పైఅధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణంచేసే అవకాశ ముంటుంది. బంధువులనుకలుసుకుంటారు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

సింహం : ఆరోగ్యంవిషయంలో శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధమైన సమస్యలుకానీ, ఎలర్జీబారిన కానీపడే అవకాశముంటుంది మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్అవు తారు. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కన్య : ఈరోజుమీకుఆనందంగా, లాభదాయకంగాఉంటుంది. అనుకోని మిత్రులనుకలవటం, వారితో రోజును ఆనందంగా గడపటం చేస్తారు. అలాగే మీకుటుంబసభ్యులనుకలుసుకుంటారు. ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడులనుంచిఅనుకోనిలాభంవస్తుంది.

తుల: ఈరోజు వృత్తిపరంగా అనుకూలంగాఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్నపనులుపూర్తవుతాయి. ఉద్యోగ విషయంలో విదేశీ యానానికి సంబంధించిశుభవార్తవింటారు. మీప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. మానసికంగా ఉత్సాహంగా ఉంటారు.

వృశ్చికం: ప్రయాణంచేసేఅవకాశంఅధికంగాఉంటుంది. ఆరోగ్య విషయంలో జాగ్రత్తఅవసరం. ఉదర, ఛాతిసంబంధ అనారోగ్యాల వలన ఇబ్బందిపడే అవకాశముంటుంది. నిద్రలేమి కార ణంగా రోజంతాఏదో తెలియని అసౌకర్యంగాఉంటుంది. మి త్రులతో కలిసి ఆధ్యాత్మికక్షేత్ర దర్శనంచేసే అవకాశముంటుంది.

ధనుస్సు: మీసహోద్యోగులతో, పైఅధికారులతో కొంత సామరస్య పూర్వకంగాప్రవర్తించటం మంచిది. అనుకోని ఆవేశం కారణంగా వారితో గొడవ జరిగే అవకాశముంటుంది. ప్రయాణంలో అనవసరమైన చిక్కుల్లోఇరుక్కునే అవకాశముంటుంది. బంధువులతో మాట కారణంగా సమస్య వచ్చే అవకాశముంటుంది.

మకరం: వైవాహిక జీవితంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. మీ జీవిత భాగస్వామితో ఉన్న సమస్యలు తొలగి పోతాయి. ఉద్యోగంలోఉన్నతికాని, అనుకూల మార్పు కాని చోటు చేసుకుంటుంది. వ్యాపార వ్యవహారాల్లో అనుకూల ఫలి తాలు ఏర్పడతాయి. భాగస్వామ్య వ్యాపారం ప్రారంభిస్తారు. ఆర్థికస్థితి మెరుగవుతుంది. చర్చలకు, కమ్యూనికేషన్‌కు అనుకూల దినం.

కుంభం : వృత్తివిషయంలో అనుకూల మార్పులు చోటు చేసుకుంటాయి. పదోన్నతి కొరకు లేదా నూతన ఉద్యోగం కొరకు ప్రయత్నిస్తున్న వారికి అనుకూల ఫలితాలుఉంటాయి. ఆర్థికస్థితి మెరుగ వుతుంది. చేపట్టిన పనులు పూర్తిచేస్తారు.

మీనం: ఆర్థికంగాకొంతసామాన్యంగాఉంటుంది. మీ ఆలోచనలు, సృజనాత్మకతకు గుర్తిపులభిస్తుంది. మీసంతానంకు సంబంధించి ముఖ్యమైన పనులు పూర్తి చేయగలుగుతారు. మీ జీవిత భాగ స్వామికి వృత్తిలో ప్రమోషను లేదా అనుకూల మార్పు చోటు చేసుకుంటుంది. ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

'డబుల్' వేగం పెంచాలి

రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమారెడ్డి



జైనథ్‌లో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మడపు భూమారెడ్డి అన్నారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన జిల్లా కేంద్రానికి బుధవారం చేరుకున్నారు. ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద టీఆర్‌ఎస్ నాయకులు, ఇంజినీరింగ్, పలుశాఖల అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షా 70వేల ఇండ్ల నిర్మాణం ఉగాది వరకు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేస్తామన్నారు. మానవ జీవితానికి ప్రతిఒక్కరికీ ఇళ్లు తప్పనిసరి అన్నారు. సమాజంలోని నిరుపేదలకు గూడు కల్పించడం ప్రభుత్వ ధర్మం అన్నారు. గత ప్రభుత్వాలు సరైన పద్ధతులు అవలంబించక పోవడంతో అప్పటి ఇండ్లు పూర్తి కాలేదని ఆరోపించారు. ఈ విషయాన్ని సీఎం కేసీఆర్ గ్రహించి స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. కార్పొరేషన్ ప్రక్షాళన చేసి ఆ శాఖ ఉద్యోగులను ఇతర శాఖల్లో నియమించామన్నారు. ప్రస్తుతం చేపడుతున్న గృహ నిర్మాణాల కోసం స్థానిక శాసన సభ్యుల పర్యవేక్షణలో జిల్లా కమిటీని నియమించి వారి ఆధ్వర్యంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కొనసాగుతుందన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో 2016-17సంవత్సరంలో 4010 ఇండ్లు మంజూరు కాగా.. 1212 ఇండ్లకు టెండర్లు పూర్తయ్యాయన్నారు. ఇందులో 760 ఇండ్ల పనులు కొనసాగుతున్నాయని వివరించారు. జిల్లాలో ఇండ్ల నిర్మాణాల పనులు నత్తనడకన సాగుతున్నాయని... పనులను పరిశీలించాలని సీఎం కేసీఆర్ ఆదేశించడంతో తాను జిల్లాకు వచ్చినట్లు చెప్పారు. స్థానిక శాసన సభ్యులు, సాంకేతిక ఇంజినీర్ల సహకారం తీసుకొని ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.75 లక్షల ఇండ్లు మంజూరు కాగా ఇందులో 22 శాతం ఇండ్లు పూర్తయినట్లు తెలిపారు. 63 శాతం నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఉగాది లోగా 1000 ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశాకలకు సిద్ధం చేస్తామన్నారు. కార్యక్రమంలో రైతు విభాగం నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, ఇజ్జగిరి నారాయణ, కౌన్సిలర్లు బండారి సతీశ్, సంద నర్సింగ్, నాయకులు జంగిలి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'డబుల్' ఇండ్లు...

జైనథ్ : తెలంగాణ ప్రభుత్వం అర్హులైన వారందరికీ డబుల్‌బెడ్ రూంను దశల వారీగా నిర్మించి ఇస్తుందని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూమారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో డబుల్‌బెడ్ ఇండ్ల సముదాయ నిర్మాణ పనులను బుధవారం పరిశీలించారు. మండల కేంద్రంలో 130 ఇండ్లు మంజూరు కాగా.. అందులో 117 పూర్తయినట్లు అధికారులు తెలిపారు. మరో 48 ఇండ్ల నిర్మాణాలు స్లాబ్‌లెవల్‌కు చేరుకున్నట్లు చెప్పారు. గడువులోగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని సూచించారు. ఈ ఇండ్ల నిర్మాణానికి 1300 టన్నుల సిమెంట్ కావాల్సివస్తుందని కాంట్రాక్టర్ శ్రీనివాస్ చైర్మన్‌కు విన్నవించారు. ఇప్పటివరకు 60-70 టన్నులు సిమెంట్ మాత్రమే సరఫరా అయినట్లు తెలిపారు. సిమెంట్‌ను అందిస్తామని చైర్మన్ తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డుకు చేరుకొని గోదాములు, రైతులు నిల్వ చేసుకున్న ధాన్యాన్ని పరిశీలించారు. అంతకుముందు పురాతనమైన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో చైర్మన్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు తల్లెల చంద్రయ్య, ఎస్.లింగారెడ్డి, జోగు మహేందర్, సర్పంచి గడ్డం పోతారెడ్డి, ఉపసర్పంచి గణేశ్ యాదవ్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ లస్మన్న, అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయశాఖ డైరీ ఆవిష్కరణ



వ్యవసాయశాఖ డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ దివ్య

ఆదిలాబాద్ అర్బన్ / నమస్తే తెలంగాణ : వ్యవసాయశాఖ నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్‌ను కలెక్టర్ దివ్య మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువమంది వ్యవసాయంపై ఆధారపడి ఉపాధి పొందుతున్నారని, అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ తగిన సలహాలు, సూచనలు అందజేయాలన్నారు. రైతుల కోసం త్వరలో కిసాన్‌మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గోపి, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఆశాకుమారి, తెలంగాణ వ్యవసాయధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి అష్రఫ్, ఏడీఏలు పుల్లయ్య, రమేశ్, ప్రమోద్, గణేశ్, మండల వ్యవసాయ అధికారులు సాగరిక, సంధ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

'దళితబస్తీ' ని సద్వినియోగం చేసుకోవాలి

ట్రైనీ కలెక్టర్ బి. గోపి



ఇచ్చోడ మండలంలోని ముక్రా (కే) గ్రామంలో భూములు పరిశీలిస్తున్న అధికారులు

ఇచ్చోడ : వెనుకబడిన దళిత మహిళా రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బస్తీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రైనీ కలెక్టర్ బి. గోపి అన్నారు. మండలంలోని ముక్రా(కే) గ్రామంలో దళితబస్తీ భూములను బుధవారం పరిశీలించారు. గ్రామంలో లబ్ధిదారుల వివరాలను తహసీల్దార్ రాథోడ్ మోమన్‌సింగ్‌ను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మొత్తం 30 మంది లబ్ధిదారులకు 80 ఎకరాల భూములను పంపిణీ చేశామని తెలిపారు. గ్రామంలో గత ప్రభుత్వాలు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా కొందరికి ఎకరం చొప్పున భూమి పంపిణీ చేసిందన్నారు. గ్రామసభ నిర్వహించి ఎకరం చొప్పున భూములున్న రైతులను గుర్తించి, వారికి దళితబస్తీ పథకంలో భాగంగా మరో రెండు ఎకరాల చొప్పున భూములు పంపిణీ చేసినట్లు తహసీల్దార్ వివరించారు. అనంతరం ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ దళితబస్తీ పథకంలో భాగంగా సాగు చేసుకుంటున్న రైతులు భూమిని విక్రయించరాదన్నారు. అలాంటి ఫిర్యాదులు వస్తే వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేస్తామన్నారు. పంపిణీ చేసిన భూములను తిరిగి స్వాధీనపర్చుకుంటామని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ గాడ్గె సుభాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎన్.శంకర్, గిర్దావర్ నవీన్‌కుమార్, వీఆర్వోలు నాగోరావ్, లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సాగుకు యోగ్యమైన భూములనే కొనుగోలు చేయాలి

జైనథ్ : దళితబస్తీ పథకంలో భాగంగా సాగుకు యోగ్యమైన భూములనే కొనుగోలు చేయాలని ట్రైనీ కలెక్టర్ గోపి అన్నారు. మండలంలోని మాకోడ శివారులో కొనుగోలు చేసే ప్రతిపాదనలో ఉన్న భూములను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కరంజి, సాంగ్వి, మాకోడ, బెల్గాం గ్రామాల భూములు ప్రతిపాదనలో ఉన్నాయన్నారు. మాకోడలో 17 మంది లబ్ధిదారులకు 47 ఎకరాల భూమిని కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట తహసీల్దార్ ప్రభాకర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, గిర్దావర్ సుదర్శన్, వీఆర్వో విజయలక్ష్మి, సర్పంచి నిమ్మల స్వామిరెడ్డి, ఎంపీటీసీ ఊశన్న, రైతులు ఉన్నారు.